REGD. NO. A. 40 ఒక ప్రతి 0-3-0 13-6-58 శుక్రవారం

ఉయ్యూరు

సంపుటి 30 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 24

శాసనసభనుండి కౌన్సిలుకు ఎన్నిక కావలసిన ★★★

అభ్యర్థుల నిర్ణయంలో నెల్లూరుకు అన్యాయం

చివరి నిమిషంలో శ్రీ సిద్ధయ్యనాయుడుగారి పేరు తొలగింపు

ఏ. సి. పెద్ద కక్ష సాధించడమే యీ తొలగింపుకు కారణమా?

శాసనసభ నుండి ఎగువసభకు ఎన్నుకోబడవలసిన అభ్యర్థుల విషయంలో నెల్లూరు జిల్లాకు తీరని అపకారం జరిగింది. హైదరాబాదులో రాష్ట్ర కాంగ్రెస్‌చే నిర్ణయింపబడినట్లు ప్రకటింపబడిన శ్రీ పసుపులేటి సిద్ధయ్య నాయుడుగారి పేరు ఢిల్లీనుండి వచ్చిన తర్వాత వెలువడిన జాబితాలో లేక పోవడం రాజకీయ వాదులందరికీ మిక్కిలి ఆశ్చర్యాన్ని కల్గించింది. సంజీవరెడ్డి గారి వర్గానికి చెందిన అభ్యర్థులలో మార్పులేకపోవడం, ఏ. సి. సుబ్బారెడ్డిగారి అభ్యర్థిగా చెప్పబడే సిద్ధయ్యనాయుడు వారి అభ్యర్థిత్వాన్ని చివరినిముషంలో తొలగించడంలో కేవలం ముఠాతత్వంతో జరిగినపని అని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. సిద్ధయ్యనాయుడుగారి పేరును తీసివేయడంలో యింత కంటె బాహ్య కారణం ఏమి కనుపించదు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలోని నలుగురు తీసివేయబడి క్రొత్తగా నలుగురు చేర్చబడ్డారు.

తీసివేయబడిన నలుగురు:— ఆల్లూరు పట్టాభిరామయ్య, ఉప్పులేటి సిద్ధయ్యనాయుడు, జె. వి. నరసింగరావు, యం. వి. నారాయణరెడ్డి.

చేర్చబడినవారు:— శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మ, రావు అప్పారావు, షాహీ అబుయూసఫ్, ఇక్కి లింగయ్య.

ఊహించని మార్పు

సిద్ధయ్యనాయుడుగారి పేరు తీసివేయడం ఊహించని విషయం. ఆమధ్య ఒకవదంతి వ్యాపించి వుండినది. సిద్ధయ్యనాయుడుగారు ఏ. సి. అభ్యర్థి అని, ఏ. సి.కి సంజీవరెడ్డి గారికి మధ్యవున్న అభిప్రాయభేదాల కారణంగా వారిని రాష్ట్రకాంగ్రెస్ పిలవకపోవచ్చునని. అది కేవలం నిరాధారమైన వదంతి అనుకున్నాముగాని, నిజమౌతుందను కోలేదు.

సిద్ధయ్యనాయుడుగారు కేవలం ఏ. సి. అభ్యర్థే కాదని, సంజీవరెడ్డిగారికికూడా ముఖ్యుడైనని; ఏ. సి.తో నిమిత్తంలేకుండా కాళహస్తి బలరామరెడ్డిగారిద్వారా ముఖ్యమంత్రికి పన్నిహితుడని చెప్పబడే వెంకటస్వామిరెడ్డిగారికి కూడా సిద్ధయ్యనాయుడుగారి అభ్యర్థిత్వంపట్ల ఎక్కువ పట్టుదల వుండినదని, యీ అన్నికారణాలతో సిద్ధయ్యనాయుడుగారి అభ్యర్థిత్వం పోయినని అందరూ ఆశించారు.

సిద్ధయ్యనాయుడుగారు కూడూరు జిల్లాలో కాంగ్రెస్‌లో ముఖ్యుడైన వ్యక్తి. గత రెండు జనరల్ ఎన్నికలలో వారుచేసిన కృషి మరువరానిది. అలాంటివారి అభ్యర్థిత్వం తీసివేయబడడం అన్యాయం, అక్రమం.

మార్పుకు కారణం?

సిద్ధయ్యనాయుడుగారిపేరు తీసివేయబడుటకు ఏ. సి. అనుచరులు కావడమే కారణమా? లేక యితర కారణాలేమైనా వున్నవా అనేది తెలియలేదు. ఈతీసివేయడం రాష్ట్ర కాంగ్రెస్ పలహామీద జరిగిందా? లేక అఖిలభారత కాంగ్రెస్‌సంఘం తీసివేసిందా? అనేదికూడా తెలియలేదు.

కాని, ఒకవేళ హైకమాండు మహిళలు, ముస్లిములకు అధికంగా స్థానాలివ్వమని కోరివుండవచ్చుగాని, ఫలానివ్యక్తిని తీసివేయమని కోరడుగదా! అందువల్ల తనకు ముఖ్యులైనవారిని అట్టేపెట్టుంచి, రాష్ట్రకాంగ్రెస్ సంఘం సిద్ధయ్యనాయుడుగారిబోటివారిని తొలగించడం జరిగివుంటుంది. అంతేగాని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యిందులో తమ బాధ్యతను కాదనలేరు.

రాఘవరెడ్డిగారికిగూడా అనుకూలం లేదా?

ఏ. సి. అభ్యర్థులంతా అధికార కాంగ్రెస్ వారికి శ్రద్ధవున్నట్లులేదు. స్థానిక సంస్థల స్థానాలలో, నెల్లూరుజిల్లాలో ఒక అభ్యర్థికి పరిపూర్ణ ఓట్లున్నని కాబట్టి, ఒక్క అభ్యర్థికైనా సీటు యివ్వకుంటే అందోళన బయలు దేరుతుంది కాబట్టి, ఆ యిచ్చేసీటు ఏ. సి. సూచించేవ్యక్తికి యిస్తే సరిపోతుందని పాన్నూరు వీరరాఘవరెడ్డిగారికైనా కాంగ్రెస్ టికెట్టు యిచ్చారుగాని, లేకుంటే అదికూడా యిచ్చివుండరు.

మాకు వినవస్తున్న వదంతులనుబట్టి రాఘవరెడ్డిగారి అభ్యర్థిత్వం పట్ల సంజీవరెడ్డిగారి చోటిపెద్దలు ద్రవ్వహింసదం లేదని; నెల్లూరు — కృష్ణ స్థానికసంస్థల నియోజక వర్గంలో గుంటూరుకు చెందిన వెనిగళ్ళ పట్టాభిరామయ్య, బొజ్జా అవిసారాయణగారల విజయానికి మార్గమేం వారు కృషిచేస్తున్నారని తెలుస్తున్నది.

ఏ. సి.-వెనిగళ్ల వివాదపడ్డారా?

ఎంతవరకు నిజమో గాని, గుంటూరు జిల్లాలో రాఘవరెడ్డిగారి పట్టాభిరామయ్య పోయిన ఏ. సి. సుబ్బారెడ్డిగారిని, తమ ఓట్లను చీల్చుతున్నందున వెనిగళ్ళ పట్టాభిరామయ్య ఆక్షేపించారని, యిరువురిమధ్య

—కొంచ 12వ పేజీలో

కోట పాఠశాల సహాయార్థము

సినిమాతారలు.- జగ్గయ్య - జి. వరలక్ష్మిగార్ల అధ్వర్యమున

కోట క్లబ్బుహాలులో 19—6—58 గురువారం

కోట సేవాసమితి నాట్యమండలివారిచే

చింతామణి

నాటక ప్రదర్శనము జరుగును.

సుబ్బిశెట్టి	:	చదలవాడ కుటుంబరావు
శ్రీహరి	:	నల్ల రామమూర్తి
భవానిశంకరం	:	విద్వాన్ కణ్వశ్రీ
బిల్వమంగళుడు	:	కోట కోదండరామయ్య
దామోదరుడు	:	కోట పుల్లయ్య
చింతామణి	:	తిలకం
రాధ	:	కుమారి సావిత్రి
చిత్ర	:	మహమ్మద్ బాదర్‌మొహియుద్దీన్
వాసుదేవమూర్తి	:	పర్వతరెడ్డి కల్లయ్య
శ్రీకృష్ణుడు	:	మాస్టర్ మంగాపురం గోపి
సుబ్బిశెట్టిగుమాస్తా	:	(స్పెషల్‌సీన్) కోట శ్రీహరి.

అందరు పవ్వారించి పాఠశాల భవననిర్మాణానికి తోడ్పడవలెనని అర్థిస్తున్నాము.

ఇట్లు, ఆర్గనైజర్లు,

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బి. ఏ., బి. ఎల్., మంగాపురం సుబ్రహ్మణ్యం.

With the best Compliments of:-

డా॥ చిల్లకూరు రాధాకృష్ణారెడ్డి, M. B. B. S., (కోట సేవాసమితి అధ్యక్షుడు)

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి (కోట సేవాసమితి ఉపాధ్యక్షులు)

బి. కేశవరావు, B. Com., (కోట సేవాసమితి ఉపాధ్యక్షులు)

పారంగం చిన్నకంటయ్య (కోట సేవాసమితి కార్యదర్శి)



(గతసంచిక తరువాయి)

హనుమంతుడిట్లు శింశుపావృక్షము కొమ్మల చాటునుండి సీతాదేవి చెవులకు యింపుగా వినబడునట్లు రామచరితమును మెల్లగా గానము చేయసాగెను. "దశరథమహారాజు చక్కగా రాజ్యపాలనము చేసి వన్నెకెక్కిన సుప్రసిద్ధుడు. అతనికి రథగజతురంగ సైనికబలములు కలిగిన మహాసేనయుండెడిది. ఆ రాజు న్యాయపరిపాలనాదక్షుడు; సద్గుణ సంపన్నుడు. ఆతడు మహాకార్యముల నొనర్చిన ధీరుడు; ఆడిన మాట తప్పనివాడు; లోకములో ఖ్యాతి చెందిన రాజులలోకెల్ల సత్తముడు; తపస్సుచే ఋషులతో సమానుడు; ఇంద్రునితోడి రాజశేఖరము నెలకొల్పినవాడు; అక్రిత వత్సలుడు; ఎవరిని హింసించినవాడు కాడు; తిరమగు మగటిమి గలవాడు; సర్వ ప్రయత్నములందు విజయలక్ష్మిని చేపట్టినవాడు. కాన సత్యపరాక్రముడను ప్రఖ్యాతి వడసినవాడు; ఇక్ష్వాకువంశపు రాజులలో శ్రేష్ఠుడు; రారాజు; ప్రపంచాధిపతి. సకలైశ్వర్య సంపద్ భోగభాగ్యము లనుభవించిన ఆనందలోలుడు.

"అతని నలుగురు పుత్రులలోను శ్రేష్ఠుడు రామచంద్రుడు; ఆ రాముడు నీలమేఘ శరీరుడు; చంద్రబింబమువంటి ముఖవర్చస్సు గలవాడు; సర్వజ్ఞాని; సద్గుణశీలుడు; ధనుర్విద్యా ప్రవీణుడు. సర్వప్రాణికోటికి ప్రేమపాత్రుడు. రాజ్యములోని సమస్తజనుల యందు దయను చూపువాడు; శరణాగత రక్షకుడు; ధర్మమును పాటించువాడు; నిజ...

నిలుపుటకు, అతని గౌరవమర్యాదల కాపాడుటకు పితృవాక్య పరిపాలకుడై రాఘవుడు తన భార్య సీతతోడను, తన తమ్ముడు లక్ష్మణునితోడను రాజ్యమును విడిచివచ్చి వనవాసము గావించుచుండెను. అప్పుడా మహారణ్యమున రాక్షసుల బారినుండి మహర్షుల రక్షించెను. జనస్థానమందలి పెక్కురక్కసులను, వారి నాయకులగు ఖరదూషణులను సంహారించెను. ఈ వార్త విని రావణుడు తలిగి నొక రాక్షసునకు మృగవేషము ధరింపజేసి ఆ మృగముచే రామలక్ష్మణుల వంచించి, రాజపుత్రులులేని సమయమున రాముని భార్య సీతను బలాత్కారముగా తెచ్చికొని పోయెను.

"అంత దుఃఖార్తుడైన రాముడు సీతకై వెదకుచు సుగ్రీవుడనువానరుని కలిసి వానితో చెలిమి చేసికొనెను. తరువాత వీరుడైన రామ...

హారతి సంకల్పసిద్ధి

చంద్రుడు వానరరాజైన వాలిని వధించి తమ్ముడగు సుగ్రీవునికి వానరరాజ్యము ఒప్పగించెను. తదుపరి సుగ్రీవుడు సీతాదేవిని వెదకుటకై వానరయోధులను నలుదిశలకు పంపెను. కోరిన రూపములు దాల్పగల వానరవీరులు ఈ పుడమినంతయు సీతకై గాలించుచుండిరి. సంపాతియొసంగిన వార్తనుబట్టి ఈ సీతాదేవి నిమిత్తమై నూఱుయోజనముల నిడివిగల మహాసముద్రమును లంఘించి ఇటకేతెంచితిని. రఘురాముడు తన పత్నియైన సీత ఎట్టి అంగసౌష్ఠవమును, ఎట్టి వన్నెకలిగియుండునని చెప్పియుండెనో అట్టి రూపవర్ణాదులు గలిగిన

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond 1898 1958 Jubilee
ఆయుర్వేదాశ్రమం [ప్రైవేట్] లిమిటెడ్.
మదరాసు-17.

అశోకా ఫ్లవర్ ఆఫ్ హెవెన్ టాల్కమ్ పౌడర్ & స్నో



నవనవలాడు సౌందర్య ... విజయా కెమికల్స్ వారి ... లభించుచున్నవి.
... మీ సౌందర్యమును ముఖవర్చస్సును ...
... ఉపయోగించిన ...
నేడే వుపయోగించుడు
విజయా కెమికల్స్-మద్రాసు
స్టాకిస్టులు: ... — నెల్లూరు.

ఈ సీతను నే నిచ్చోట గాంచితిని" అని చెప్పి హనుమంతుడు మాటలు చాలించి సీతను చూచుచుండెను. ఎచ్చటనుండియో, ఎవరిమాటలుగానో వినబడుచుండిన అమృతవాక్కులు సీతకు ఆశ్చర్యమును, ఆహ్లాదమును కలుగజేసెను. మృదుమధురముగా చక్కని భావముతో వినబడిన యా మాటలు ఎటునుండి ఎవరివలన వినవచ్చెనాయని సీత నలుదిక్కులు పరికించి చూచుచుండెను. రామవార్తాశ్రవణముచే నామె పరమానందమొందెను. ఆమె చుట్టుపక్కలవారి క్రిందను పైనను చూడసాగెను. కాని ఆమెకు ఆ భావము పలికించిన మానవమాత్రుడెవడును గోచరింపలేదు.

ఆ అశోకవృక్షశాఖలమధ్య ముచ్చటైన కోతి చిన్నకోతిని మాత్రమామె గాంచెను. అట్లు సీత వాయునందనుడు, వానరరాజమంత్రి, అఖండమైన తెలివిగలవాడు, ఈ ... యుండుచున్న అతడుని ... హనుమంతునిగాంచెను. ...

కాని మరల, "ఇది కలగాదు. నేను శోకపీడితురాలనై సుఖనిద్ర లేక ఎల్లప్పుడు 'రామా రామా' యని కలవరించుచు రామునిగూర్చియే ధ్యానించుచుండుటచే నా మనం బెల్లప్పుడు రామకథను వినుచున్నట్లు రామునిగన్నులారగాంచుచున్నట్లు భ్రమించుచుంటిని. కాదు. కాదు. ఇది మనోరథము గాదు; స్వప్నమును కాదు. నా కన్నులు తెలవబడియే యున్నవి. చెట్టుపైనున్న వానరుని కనింకను కన్నులారగాంచుచుంటిని. అదిగో! కోతి, దృఢమైన యందంపు రూపుతో గోచరించుచున్నది. ఇదంతయు ప్రత్యక్షమే. ఓ దేవతలారా! ఈ తడు నిక్కమముగా నా నాథుని దూతయేనా? ఓ బ్రహ్మాగ్ని దేవతలారా! మీకు ప్రమొక్కెదను. ఓ దేవగణములారా! నన్ను రక్షింపుడు. ఈ వానరుడు చెప్పునది సత్యముగు గాక! ఇతడు రాముని దూతయగు గాక!" అని సీత తలపోసెను.

సీతను గాంచిన ఆహ్లాదముతోడ హనుమంతుడు వృక్షమునుండి క్రిందికి దిగి దోసిలియొగ్గి వినమితుడై సీతాదేవి ఎదుట నిలువబడి అభివందనము గావించెను. తదుపరి యింపైన సొంపు మాటలతో, "ఓ జలజాక్షీ! ఓ పతివ్రతాశిరోమణీ! తల్లీ! నీ వెవతెవు? ఏల చెట్టుకొమ్మనుబట్టి దీనురాలవై నిలుచుకొని యున్నావు? ... నీ నేత్రములనుండి ఏల కన్నీరు ... ఓ తల్లీ! నీవు దేవాంగనవా? ... నీవు కేవలము ... కాంతిగల ... రాజపత్నివై ...

తెలిపితో సత్యము న తెలియజేయుమమ్మా! జనస్థానమునుండి రావణుడు బలాత్కారముగాగొని తెచ్చిన మిథిలారాజ పుత్రిక సీతాదేవివా? చెప్పుతల్లీ. నీ సౌభాగ్యము, మునివేషముగూడా రాముని ప్రియసతివేయని ఎంచెదను. నీవు సీతవైన నా కన్నులకు ప్రత్యానందము కలిగించిన దానవగుదువు." అని విన్నవించెను.

సీత రాముని చరితమును వినుటచే కలిగిన ముదముచే హనుమంతునితో, "నాయనా! నేను రాజశ్రేష్ఠుడైన దశరథ నృపాలునికి కోడలను. విదేహవంశుడైన విదేహ దేశాధీశుడగు జనకమహారాజు ప్రియపుత్రికను. నన్ను సీత యందురు. శ్రీరామచంద్రుని భార్యను. అయోధ్యలో నేను నా నాథుని తోడ పండ్రెండు వత్సరములు సకలభోగభాగ్యముల ననుభవించితిని. తరువాత పదుమూడవయేట దశరథమహారాజు తనగురువు వసిష్ఠునితో ఆలోచించి నా నాథుడైన రామప్రభువునకు పట్టాభిషేకము చేయతల పెట్టెను. అట్లు పట్టాభిషేక ప్రయత్నములు జరుగుచుండ దశరథమహారాజు చిన్నభార్య ... తాను ఆత్మహత్య చేసికొందునని బెదరించెను. సత్యవాక్య పరిపాలనాసక్తుడైన దశరథుడు గత్యంతరము లేక వరము లిచ్చు కొనెను. అప్పుడు తండ్రియాజ్ఞ చొప్పున నా ప్రియుడు రాజ్యాభిషేకమునకంటె పితృవాక్య పరిపాలనము మిన్నయని తలంచి సంతోష పూర్వకముగా రాజ్యమును విడిచి అడవుల వసించుటకు దృఢచిత్తుడై తండ్రి సత్యధర్మమును నిలబెట్టి వనవాసమునకు బయలుదేరెను. నా మగనితోగాని నేను స్వర్గమునైన నుండగోరను కనుక నేనును నా నాథునివెంట వనమునకు బయలుదేరితిని. అప్పటికే రాముని సోదరుడు నారవస్త్రముల ధరించి అన్నగారికి సేవచేయుటకుగాను అన్నకంటె ముందుగానే ఆ దవులకు పయనమయ్యెను. అట్లు మేము ముగ్గురము బయలుదేరి దండకారణ్యముజొచ్చి వనవాసము చేయుచుంటిమి. ఒకనాడు దుష్టుడైన రావణుడు నన్ను బలాత్కారముగాగొని ఇటకు తెచ్చెను. అతడు నన్ను అశోకవనములో బంధించి నాకు పండ్రెండుమాసములు గడు వొసంగెను. ఆ గడువు తీరుటకు రెండు నెలలు మాత్రమే మిగిలియున్నవి. ఆ రెండు నెలలు తరువాత నేను ప్రాణముల విడుతును," అని దుఃఖార్తురాలై సీత హనుమంతునితో నిష్ఠూరముగా తన వృత్తాంతము తెలిపెను.

అంత మారుతి తీవ్ర వ్యసనముచే గుందు దీనురాలైయున్న సీతాదేవితో నిట్లని యెను, "ఓ వైదేహీ! నేను రాముని పనుపున నీ కడకు దూతగా వచ్చితిని. రఘునందనుడు కుశలముగా నున్నాడు. వేదవేదాంగ విదుడు, శౌర్యవంతుడు, పితృవాక్య పరిపాలకుడు శ్రేష్ఠుడైన రాముడు నీ క్షేమ సమాచారమును నీకు తెలుపమనెను. ... నిన్ను అడిగినట్లు ... క్షేమమును ... నీ పాదములకు ప్రణామములు ... అని చెప్పుమనెను." ... సీత, "ఆహా! ... నా ... ఆనందము కలుగును ..."

—11వ పేజీ చూడుడు

ఆంధ్రరాజధానిలో సినిమా స్టూడియో!

చిత్రపరిశ్రమలో ఆంధ్రులు ఎంతో ముందంజ వేశారుగాని, నిన్న మొన్నటివరకు తెలుగువారికి ప్రత్యేకరాష్ట్రం లేని కారణంగా, మద్రాసే ఆంధ్ర చిత్రపరిశ్రమకు కేంద్రమైంది. తెలుగువారి స్టూడియోలు, సినిమా కంపెనీలు అన్నీ మద్రాసులోనే వుండిపోయాయి. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం వచ్చి అయిదేళ్ళవుతున్నా, తెలుగుదేశంలో స్టూడియోల నిర్మాణం జరగలేదు. బహుశా ఆంధ్రరాజధాని విశాలాంధ్ర వచ్చేవరకు స్థిరంగా వుండకపోవడం, మద్రాసులోని సౌకర్యాలు యితరచోట్ల లేకుండడమే ఆంధ్ర నగరాలలో యీ పరిశ్రమ అభివృద్ధి చెందకుండుటకు కారణమేమో!

ఆంధ్రలో డిస్ట్రిబ్యూటింగు కంపెనీలకు విజయవాడ కేంద్రంగా వుంటున్నది. కాని ప్రొడక్షన్ సంస్థలుమాత్రం లేవు. తమిళనాడుకు సంబంధించి, సేలం కోయంబత్తూరు వగైరా చోట్లగూడా స్టూడియోలుండి ఎన్నో చిత్రాలు నిర్మాణమవుతున్నవి. కాని తెలుగువారికిమాత్రం తెలుగుపట్టణాలు దృష్టిలోపడలేదు!

సారథివారు తెలుగుదేశంలో ఫిలిం స్టూడియోలు లేని కొరతను దీర్చారు. భారతదేశంలోని పెద్దనగరాలలో ఐదవస్థానాన్ని ఆక్రమించే ఆంధ్రరాజధానిలో యిప్పటికి ఒక్క స్టూడియో లేదు. హైదరాబాదులో తొలి ఫిలింస్టూడియో కట్టినఖ్యాతి సారథి అధినేత శ్రీ రామకృష్ణప్రసాద్‌కు దక్కింది. ఎన్నో సంవత్సరాలక్రితం నిర్మాణమైన వాహిని లాంటి సంస్థలను పోనీండి, ఆంధ్రరాష్ట్ర వతరణానంతరం గూడా భరణి, విక్రమ్, ప్రకాష్ లాంటి అనేక స్టూడియోలు నెలకొల్పబడినవిగదా! తెలుగు ప్రేక్షకులను దోపిడిచేసే యీ తెలుగు నిర్మాతలకు, స్టూడియో యజమానులకు ఆంధ్ర నగరాలు కనబడకపోవడం శోచనీయం. అందువల్లనే సారథి సంస్థ, రామకృష్ణప్రసాద్ ఆంధ్రుల ప్రత్యేక అభినందనలకు పాత్రుడైనాడు.

ఈ వారంలో సారథి స్టూడియో ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ స్టూడియోలు, సినిమా ఆర్టిస్టుల సంయుక్త నిర్మాణ సంస్థ నవశక్తి పిక్చర్స్ ప్రథమ చిత్రానికి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నవశక్తివారి క్రొత్తచిత్రంలో జమున వగైరాలు నటిస్తున్నారట.

ఆంధ్ర రాజధానిలో ప్రథమ స్టూడియోను నిర్మించిన రామకృష్ణప్రసాద్ గారికి మా శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాము.

* * *

అంజలి, రేలంగిగారల ఔదార్యం

స్వర్ణచిత్ర నటుడుగా శ్రీ ఏ. నాగేశ్వరరావుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయానికి పాతిక వేల రూపాయలు విరాళమిచ్చి చరితార్థులైనారు; శతచిత్ర నటులుగా శ్రీమతి అంజలిదేవి, శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెరి 25 వేల రూపాయలిచ్చి ఆదర్శప్రాయులైనారు. విద్యాభివృద్ధికి భూరి విరాళము లొసగిన యీ కళాకారులిరువురు, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారి అధ్యక్షతన, తిరుపతిలో ఘనంగా సన్మానింపబడ్డారు. యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ రామానుజరావునాయుడు, పట్టాభి రామారావు, వుపాధ్యక్షుడు గోవిందరాజులునాయుడు ప్రభృతులు అంజలి, రేలంగిగారల ఔదార్యాన్ని కొనియాడారు. ఈ దాతలిరువురు యూనివర్సిటీ సెనెట్ శాశ్వత సభ్యులైనట్లు ప్రకటించబడింది.

బొంబయి సినీనటులతో పోల్చితే మనవారి ఔదార్యం చాల స్వల్పంగా కనపడుతుండిగాని మనకు యిది చాలగొప్పగా భావించవలసివుంటుంది. బొంబయి తారలు వివిధ సంస్థలకు, దేశహితైన కార్యాలకు కోట్లుకోట్లుధనం గడించిపెడతారు. కాని మన కళాకారులలో ఆ వుత్సాహంతక్కువ. జి. వరలక్ష్మి, జగ్గయ్య, రామారావులాంటివారు యీ విషయంలో కొంత శ్రద్ధను కనుపరుస్తున్నారు. సామాన్య ప్రజలలో విశేష ఆకర్షణగల మన తారలు పూనుకుంటే ఆంధ్రదేశంలో ఎన్ని సంస్థలు మహోన్నతస్థితికిరావు? ఎన్ని కళాశాలలు, ఎన్ని విద్యాలయాలు, ఎన్ని వైద్యాలయాలు విలసిల్లవు? ప్రజలనుండి కోట్లాదిధనాన్ని అభిమానాన్ని గడిస్తున్న తెలుగుసినిమా నటీనటులు, తమ ఆర్జనమ గాకపోయినా, తమలోని కళాంశమైనా ప్రజాశ్రేయానికి వినియోగించడం ధర్మంగదా!

తిరుపతి విశ్వవిద్యాలయానికి విరాళాలిచ్చి ఆదర్శప్రాయులైన అంజలి, రేలంగిగార్లకు మా అభినందనలు.

* * *



జెమినీవారి తెలుగుచిత్రం 'విజయకోట వీరుడు' లో నాట్యతార వైజయంతిమాల

చిత్రజగత్

- అంధ్రరాజధానిలో ప్రథమ ఫిలింస్టూడియో!
- అంజలీదేవి, రేలంగిగారల ఔదార్యం
- పొన్నలూరువారికి దైవబలం బాగున్నది!
- 'జన్మహక్కు' ముడిఫిలింకు నిరీక్షిస్తున్నది!
- చిత్రాల నిడివిని తగ్గించి, రుచిపెంచండి!

పొన్నలూరువారి వర్ణ చిత్రం 'దైవబలం'

పొన్నలూరు సోదరులకు దైవబలం బాగున్నది. చిత్ర నిర్మాణానికి క్రొత్తయినా నిరాఘాటంగా చిత్రాలు నిర్మించడం వారి ప్రతిభకు నిదర్శనం. పొన్నలూరువారు మూడవ చిత్రనిర్మాణానికిగూడా వుపక్రమించారు. 'దైవబలం' పొన్నలూరు వసంతకుమార రెడ్డిగారి దర్శకత్వంలో రూపొందబోతున్నది. జయశ్రీ అనే క్రొత్తతార యిందులో పరిచయమౌతుంది. పొన్నలూరు సోదరుల యీ ప్రయత్నం విజయవంతమగుగాక.

* * *

నెల్లూరువారి 'జన్మహక్కు'

నెల్లూరివారి సంస్థయైన రూపాన్విత ప్రొడక్షన్సువారు షూటింగంతా పూర్తిచేసుకొని, ముడిఫిలిం పర్మిట్ కొరకు నిరీక్షిస్తున్నారు. ముడిఫిలిం లభ్యమైన మరుక్షణంనుండే షూటింగు ప్రారంభమౌతుంది. అప్పుడే అయిదుపాటలు రికార్డయినవి. రాజేశ్వరరావు శిష్యుడు, బొంబయిలో శిక్షణపొందిన నిత్యానందంగారు యీ చిత్రానికి మధురమైన సంగీతాన్ని కూర్చుతున్నారట. రచన-మల్లారు, పరశురాం. సి. యస్. ఆర్., జానకి, హేమలత, డాక్టరు శివరామకృష్ణయ్య, రమణారెడ్డి, ప్రభృతులు నటీనటులు. నాయకీ నాయకుల పాత్రలకు మాత్రం క్రొత్తముఖాలు వెదకబడుతున్నవి. నాయకుడుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటక పోటీలలో సి. ఆర్. రెడ్డి బహుమతి పొందిన యువకుడు తీసుకోబడవచ్చునని తెలుస్తున్నది. దీనికి మల్లారు, టి. వి. రమణారెడ్డి గారలు దర్శకత్వం వహిస్తారు.

'జన్మహక్కు' అన్నివిధాల నిర్మాతలకు విజయాన్ని చేకూర్చగలదని మా ఆకాంక్ష.

* * *

శివరావు కుమార్తె వివాహం

హాస్యనటుడుగా ఒకప్పుడు దేదీప్యంగా ప్రకాశించిన నటుడు, నిర్మాత, దర్శకుడు శ్రీ కస్తూరి శివరావుగారి కుమార్తె సౌభాగ్యవతి సూర్యకుమారికి, శ్రీ చెన్నాప్రగడ పాండురంగరావుకు 7 తేది పశ్చిమగోదావరి జిల్లా తూర్పుతల్లులో వివాహ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది.

* * *

కేంద్రమంత్రి సలహా

కేంద్ర సమాచారశాఖామంత్రి, శ్రీ బి. వి. కేస్కర్ గారు, దక్షిణభారత చిత్రనిర్మాతల సభలో వుపన్యసిస్తూ, చిత్రాలనిడివి తగ్గించి, రుచిని పెంచి, విదేశీద్రవ్య మాదకంలో పొదుపుకు దోహదమివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దేశ ఆర్థిక పరిస్థితులదృష్ట్యా మంత్రి, నిడివి తగ్గించుకోమని విజ్ఞప్తిచేసినా, పెద్ద చిత్రాలనుచూడలేక విసుగుచెంది ప్రేక్షకులు చిన్న చిత్రాలుతీయమని కోరుతున్నారు. చిత్రంపొడవు పెరగడంవల్ల అసహజ అసంభావ్య అపసవ్య సంఘటనలు ఎక్కువై, ప్రేక్షకులకు చిత్రాలంటేనే వంఠం మొలకెత్తుతున్నది. తమిళ నిర్మాతల పెద్దచిత్రాల మోజు తెలుగు నిర్మాతలలో గూడా వ్యాపించి, తెలుగుచిత్రాలస్థాయిని పూర్తిగా పతనంగావించింది. చిత్రాలనిడివిని తగ్గించి, అన్ని రుచులను అందులోపొదిగే కృషికి మన నిర్మాతలు పూనుకుంటే ఆ చిత్రాలు ప్రేక్షకులను యింకా ఎక్కువగ ఆకర్షించి, నిర్మాతకు ధనరాసులను కుమ్మరించడమే గాక, విదేశీద్రవ్య పొదుపుకుగూడా దోహదమిస్తుంది.

తెలుగుదేశంమీద దండయాత్ర సాగిస్తున్న తమిళడబ్బింగ్ చిత్రాల బాధను ప్రేక్షకులకు తప్పించే మార్గాన్నిగూడా తెలుగు నిర్మాతలు వెతకవలెను.

—

వార్తాచిత్రాలను ప్రదర్శింపజేయవలెను

చలనచిత్రాలు విజ్ఞానదాయకంగా వుండాలని అందరూ వలహాలిస్తుందరంకర్దు. కాని యువతీయువకులు, కాయకష్టంచేసేవారు మాత్రం వినోదంకోసమే చలనచిత్రాలను చూస్తున్నారు; విజ్ఞానవమునకు డాక్యుమెంటరీలు, వార్తాచిత్రాలే ఆధారం. అంతేకాదు నడుస్తున్న చరిత్రను, దేశపురోభివృద్ధిని విరక్షురాలు మ్యూలకు తెలియజేయుటకు, వార్తాచిత్రాలెంతో దోహదమిస్తాయి.

కాని ఆవేలేదు మనకు కరవైనాయి. మద్రాసు, బొంబయి పత్రికలలో నిధిగా

—కాలం 10 చూడండి

పెండ్లికట్నములు రు. 224

యల్. వి. బి. చౌదరిగారు రూ. 58/-

పెదపవనిగల్లు వాస్తవ్యులు, మద్రాసు రిజిష్ట్రారు అసిస్టెంటు ఇన్‌కంటాక్సు కమీషనరు గారు శ్రీ లింగం వీరభద్రయ్యచౌదరి (శ్రీ L. V. B. చౌదరి) గారు తనకుమార్తె సౌ॥ కమలకుమారిని - శ్రీ యం. ఆర్. బి. ఏ. ప్రసాద్ గారికిచ్చి 28-5-58 తేదీ పెదపవనిగల్లులో జరిపిన వివాహ శుభసందర్భమును పురస్కరించుకొని శ్రీ చౌదరి గారు ఆయాచితముగా, అభిమానంతో రూ. 58/- ఇచ్చిరి.

• • •

సిద్దారెడ్డివారు రూ. 58/-

కూడూరు శ్రీ సిద్దారెడ్డి వెంకటబాల కృష్ణారెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి శకుంతలకును - గుండాలమ్మపాళెం, శ్రీ మారంరెడ్డి దశరధరామిరెడ్డిగారి కుమారుడు చిరంజీవి చంద్రశేఖరరెడ్డికిని నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున 7-6-58 తేది జరిగిన వివాహసమయమున వధూవరులు రూ. 58/- ఇచ్చిరి.

• • •

జక్కావారు రూ. 58/-

కాకయకాగొల్లు శ్రీ జక్కా వెంకట కృష్ణారెడ్డిగారి పుత్రులు చి॥ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర రెడ్డిగార్లకు - కోసనా రామిరెడ్డిగారి పుత్రిక సౌ॥ మైథిలి - నెల్లూరు ఆదినారాయణరెడ్డిగారి పుత్రిక సౌ॥ లలితగార్లనిచ్చి 11-6-58 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున జరిపిన వివాహముల పురస్కరించుకొని వరుల పక్షమున వెంకటకృష్ణారెడ్డి గారు రూ. 58/- ఇచ్చిరి.

• • •

కోడూరు వెంకట్రమణారెడ్డిగారు రూ. 25/-

నెల్లూరు శ్రీ కోడూరు వెంకట్రమణారెడ్డిగారి కుమార్తె సౌ॥ కౌసల్యను - తాటిపర్తి శ్రీ యరకాల కృష్ణారెడ్డిగారికిచ్చి 30-5-58 తేదిన శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున జరిపిన వివాహ సందర్భమున వధూవరులు రూ. 25/- ఇచ్చిరి.

• • •

బట్టెపాటి రామిరెడ్డిగారు రూ. 25/-

తాటిపర్తి శ్రీ బట్టెపాటి రామిరెడ్డి గారి పుత్రిక సౌ॥ పుష్పవేణిని - లింగంపల్లి శ్రీ దేగా రామిరెడ్డిగారి పుత్రులు చి॥ నరసింహారెడ్డిగారికిచ్చి 6-6-58 తేదీ తాటిపర్తిలో జరిపిన వివాహ సందర్భమున వధూవరులు రూ. 25/- ఇచ్చిరి.

జమీన్‌రైతుకు విరాళములిచ్చి తోడ్పడిన దాతలకు కృతజ్ఞతాభివందనములు.

వధూవరులకు మా హృదయపూర్వక ఆశీర్వాదములు.

— నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధిపతి.

జమీన్‌రైతు

శ్రీ విలంబి, జ్యేష్ఠ బహుళ ద్వాదశి
23 జ్యేష్ఠం, 1880. (13-6-1958)

పంజాబు వ్యవహారం

కాంగ్రెసు అగ్రనాయకత్వానికి విడువని తలనొప్పిగా వుంటుండిన పంజాబ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీలోని విభేదాల సమస్య, శాశ్వతంగా గాకపోయినా తాత్కాలికంగానైనా, పరిష్కారమై పోయింది.

ముఖ్యమంత్రి శ్రీ కైరాన్‌పై ఎన్నో ఆరోపణలు లేవదీసినవి. వాటన్నిటిని హైకమాండు పరిశీలించి, చండీఘర్‌లో పార్టీసభ్యుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకొని, ఢిల్లీలో వివిధవర్గాల నాయకులతో చర్చలు సాగించి, ముఖ్యమంత్రిపై లేవదీసిన ఆరోపణలు అతనిని పదవినుండి తొలగించవలసినంత ప్రబలమైనవి కావని భావిస్తూ తీర్పుయిచ్చింది. ఏమైనా కైరాన్ పార్టీసభ్యుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆదేశించింది.

అగ్రనాయకుల ఆదేశానుసారం కైరాన్ పార్టీసభ్యుల విశ్వాసాన్ని కోరారు. విశ్వాస తీర్మానం 48 ఓట్ల మెజారిటీతో నెగ్గింది. దీనితో కైరాన్‌మీద యిదివరకు జరిగినట్లు ప్రచారం జరగడానికి వీలులేదు. వారి మంత్రివర్గంకూడా మునుపటికంటె నిలకడగా, ఆత్మవిశ్వాసంతో పనిచేయగలదు. హైకమాండు అనుసరించిన యీ మార్గ విధానం యీ సత్ఫలితాన్ని కల్గించింది.

కైరాన్‌కు వ్యతిరేకంగా ఓటుచేసిన వారిలో, వారి మంత్రివర్గంలోని యిరువురు సభ్యులు కూడా గలరట. తమ ముఖ్యమంత్రిలో తమకు విశ్వాసంలేకుంటే, ముందు తాము మంత్రివర్గంనుండి తప్పుకొని, ఆతర్వాత ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఓటుచేయడం న్యాయబద్ధంగా వుండేది. కాని వారు ఆవిధంగా చేయలేదు.

తనపై అత్యధికసంఖ్యాకులు విశ్వాసం ప్రకటించినంత మాత్రాన కైరాన్ స్వాతిశయంతో విర్రవీగలేదు. తనకు వ్యతిరేకంగా ఓటు చేసినవారి సహకారాన్ని అర్థిస్తూ ఎంతో నమ్రతతో విజ్ఞప్తిచేశారు. తాను ముఠా దృష్టితో గాకుండా, కాంగ్రెసు ఐక్యతా భావంతో పనిచేయగలనని వారు ప్రకటించారు. కేవలం మాటలలోగాకుండా చేతలలో యీ ప్రకటనను కైరాన్ అమలు జరుపవలసి వుంటుంది.

పంజాబువంటి సరిహద్దురాష్ట్రంలో ప్రభుత్వం అస్థిరంగా వుండడం, పాలకవర్గం ముక్కలై చీలి విస్తరగావడం, దేశభద్రతదృష్ట్యా అత్యంత ప్రమాదకరం. వ్యక్తిగత సమస్యల కంటే, వర్గలాభాలకంటే, ముఠా స్వార్థాల కంటే-యీ సరిహద్దు రాష్ట్రంలోని రాజకీయవాదులకు, ముఖ్యంగా కాంగ్రెస్ వారికి దేశ సమష్టి శ్రేయస్సు ప్రధానంగావలెను. ఇండియా-పాకిస్థాన్ మధ్య సంబంధాలు సంఘర్షణ స్థితిలోవున్న నేటి క్లిష్టసమయంలో, ప్రభుత్వాన్ని శక్తిహీనం చేసేపనికి పూనుకోవడం దేశద్రోహమే అవుతుంది. కావున పంజాబులోని కాంగ్రెస్‌వాదులు యికనైనా విభేదాలు విస్మరించి ముఖ్యమంత్రి కైరాన్ కూడా కేవలం సంఖ్యారూపమైన విశ్వాసబలాన్ని గాకుండా, కాంగ్రెస్‌వాదుల అభిమానబలాన్ని పొందుటకు ప్రయత్నించవలెను.

—

వార్తలు-వ్యాఖ్యలు

ఆచార్య భన్సాలీ ప్రాయోపవేశం విరమించారు. ఆచార్యని యీ 66 రోజుల నిరాహారదీక్ష వారి బలాన్ని 54 పౌన్లమేరకు క్షీణింపజేసింది.

శ్రీ భన్సాలి ప్రాయోపవేశంమీద రాజాజీ వెలిబుచ్చిన అభిప్రాయం సముచితంగా వున్నది. తన నిరాహారదీక్ష అత్యాచారాల వుపద్రవాన్ని నిల్పగలదనే ఆశాభావం వారికే నాడూ లేదు. ఆ మారణహోమాన్ని అరికట్టమని భగవంతుని ధ్యానించడమే, ప్రార్థించడమే వారి ప్రాయోపవేశ వుద్దేశ్యంగా రాజాజీ వెలిబుచ్చారు. గాంధీజీ కూడా ఆత్మపునీతం కొరకు యిలాంటి ప్రాయోపవేశాలను పూనుకునేవారు. కాని వారి ప్రతి నిరాహారదీక్ష ఏదోఒక సమస్యను సాధించేదిగావుండేది. అందువల్లనే అది దేశ ప్రజలను కదిలించేది. ప్రభుత్వాన్ని లొంగదీసేది. ఈ దృష్టితో చూచినప్పుడు ఆచార్య భన్సాలి ప్రాయోపవేశ ఆశయం మహోన్నతమైనదనేది తప్ప, ప్రత్యక్షంగా అది సాధించిన ఏమీలేదనేది అంగీకరించక తప్పదు. ఏమైనా భన్సాలీదీక్షను విరమించడం సంతోషాన్ని కల్గిస్తున్నది.

* * *

బీహారులో క్షామం తాండవిస్తున్నది. ఆకలి చావులుకూడా సంభవిస్తున్నాయనే వార్తలు వస్తున్నవి. రాష్ట్రంలోని కొంత ప్రాంతంలో రేషనింగు అమలు జరిపారు. యుద్ధకాలంలో 16 ఔన్సుల రేషనిస్తే, బీహారులో నేడుమనిషికి 8 ఔన్సులేనట. దీనినిబట్టే ఆ రాష్ట్రంలో ఆహార పరిస్థితి ఎంత క్లిష్టంగా వుండేది వూహించుకోవచ్చు.

దేశంలో తిరుగా తిండిగింజల కొరత తలెత్తేట్టుగా వున్నది. అంకెలలో వుత్పత్తి పెరగడమే గాని, వాస్తవికంగా ఆ అభివృద్ధివున్నదా అనే అనుమానం కలుగుతున్నది. నీటివనరులపైన, ఆధునిక వ్యవసాయ పరికరాలకు భూమిని సాగుయోగ్యమొనర్చుటకై కోట్లాదిధనం వెచ్చించడమేగాని ప్రత్యక్షంగా ఫలితమేమీ కనుపించలేదు. ఇంత అధికోత్పత్తికృషి తర్వాతకూడా పరిస్థితి యధాతథంగా వున్నదంటే లోపమేమిటో పరిశీలించవలసి వుంటుంది. పెద్దప్రాజెక్టులమీద గాకుండా, తక్షణ ఫలితాన్నిచ్చే చిన్ననీటివనరులకు ప్రాధాన్యమివ్వడం; అధికోత్పత్తికి రైతులకు ఎరువులువగైరాల రూపంగా సహాయపడడం, గిట్టుబాటైన, ఆకర్షణీయమైన ధరలిచ్చి రైతును ప్రోత్సహించడంలాంటి చర్యలకు ప్రభుత్వం పూనుకొనివుంటే, వుత్పత్తి పెరిగి, నేటి విషమ పరిస్థితులు సంభవించి వుండేవి కావేమోనని మా అభిప్రాయం.

ఇప్పటికికూడా ఇండియా ప్రభుత్వ విధానం రైతులకు ప్రోత్సాహకరంగాలేదు. భూసంస్కరణలు అధికాహారోత్పత్తికి దోహదకారియని ప్రభుత్వ వుద్దేశ్యంగాని, అది వుత్పత్తిని కుంటుపరుస్తవేమోననే భయసందేహాలు లేకపోలేదు. అట్లనే ధాన్యం ఎగుమతుల ధరవిషయంలో నిర్బంధాలు అధికోత్పత్తికి ప్రతిబంధకాలేగాని ప్రోత్సాహకాలుకాదు. అందువల్ల కేంద్రప్రభుత్వం వ్యవసాయ సమస్యలపట్ల ప్రత్యేక అనుభవంగల పెద్దలను నియమించి, సమగ్రంగా పరిశీలింపజేసి, తన వ్యవసాయవిధానం అధికాహారోత్పత్తికి దోహదకారిగా వుండులాగున రూపొందించవలెను.

* * *

ఆంధ్రప్రభుత్వం ఎట్టకేలకు వుపాధ్యాయుల జీతం ఐయిదురూపాయలు పెంచుటకు నిర్ణయించింది. ఈ పెంపకం పెద్దది కాకపోయినా, ఒక్కొక్క కాలణాకుకూడా ఒక్కొక్క సమయంలో తంటాలుపడే తక్కువ జీతగాళ్లకు చెప్పుకోదగిన సహాయమే అవుతుంది.

ఉపాధ్యాయులు, ప్రభుత్వ నాన్‌గెజిటెడ్ వుద్యోగులస్థితి దుర్భరం. వచ్చేజీతాలు చాలక వుపాధ్యాయులు వేరే వుపవృత్తులలో ప్రవేశిస్తున్నారు. దీనివల్ల పాఠశాలపట్ల, బోధనపట్ల శ్రద్ధతగ్గడం, విద్యాస్థాయి పునాదిలోనే బలహీనం గావడం జరుగుతున్నది. ఇది సంఘానికి, దేశానికి ఎంతో నష్టదాయకం. అందువల్లనే భావిపౌరులను తయారుచేసే వుపాధ్యాయుడు అర్ధాకలితో పనిచేయడం అభిలషణీయం కాదనే అభిప్రాయం పాలకులలోకూడా వున్నది. కాని సానుభూతివున్నా ధనవసతి లేనికారణంగా చేయదగినంత సహాయం చేయలేకపోతున్నది. ఇప్పటికి యీ కొద్దిసహాయం చేసినందుకైనా ప్రభుత్వాన్ని అభినందించవలసి వున్నది.

ఉపాధ్యాయులు రాజకీయాలలో ప్రవేశించడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం జరుగుతున్నది. దీనివల్ల వుపాధ్యాయవృత్తిలోని పవిత్రతే పోతున్నది. వుపాధ్యాయులు రాజకీయాలకు దూరంగావుండి, పిల్లల విద్యాభివృద్ధిపట్లనే శ్రద్ధవహించడం, తమ సమస్యలను శాంతియుత ఆందోళన ద్వారా పరిష్కరించుకోవడం అవసరం.

* * *

తిరుగా ప్రపంచ కమ్యూనిష్టు పార్టీలన్నీ కలసి తమ అంతర్జాతీయ పత్రికను పునరుద్ధరిస్తున్నవి. స్టాలిన్ మరణానంతరం అంతర్జాతీయ కమ్యూనిష్టుపార్టీ రద్దయిన తర్వాత వారి పత్రికకూడా నిల్పివేయబడింది. కాని తిరుగా పత్రికను తెచ్చేకృషి జరుగుతున్నదంటే, మరలా అంతర్జాతీయ కమ్యూనిష్టు పార్టీ పునరుద్ధరణకుకూడా ప్రయత్నం జరుగుతున్నదని భావించవలసి వుంటుంది.

స్టాలిన్ మరణానంతరం రష్యావిధానంలో మార్పు వచ్చిందనుకోవడం పొరపాటని ఇటీవల ఒక్కొక్క సంఘటన రుజువుచేస్తున్నది. స్టాలిన్ రాక్షసత్వం లోకానికి వెల్లడించబడిందేగాని, ఆరాక్షసత్వమే తిరుగా అనుసరింపబడుతున్నది. రష్యా మాజీప్రధాని మలెంకోవ్ హత్యగావింపబడ్డాడనే వదంతిని బట్టి స్టాలిన్ అడుగుజాడలలోనే కృశ్చేవ్ కూడా నడుస్తున్నారని చెప్పకతప్పదు.

స్టాలిన్ మరణానంతరం రష్యా అంతరంగిక సంక్షోభంలో చిక్కుకోగా, యితరదేశాల కమ్యూనిష్టు పార్టీలలో విధాన వైవిధ్యాలు, చీలికలు పొడసూపినవి. వాటినంతా ఏకోన్ముఖంగా నడిపించేపనికే యీ పత్రిక పునరుద్ధరణకు ప్రధాన కారణంగా వుంటుంది. అంటే యితరదేశాల అంతరంగిక రాజకీయాలలో పరోక్షంగా రష్యా తన పలుకుబడిని నిలుపుకో ప్రయత్నిస్తున్నదన్న మాట.

ఈ పత్రిక పునరుద్ధరణ సమావేశానికి భారత కమ్యూనిష్టు నాయకులు — నాగి, రణదివేగారలు - హాజరవుతున్నారు. ఒక వైపు రష్యాభావదాస్యానికి లోనౌతూ,

—కొరవ 9 పేజీలో

★ పల్లెలు ★

మన్నేపల్లి ఎన్నికలలో కాంగ్రెస్సు పరాజయం

1953 నుండి తగాదాలతోవుండి, దావాలు జరిగి, సుప్రీంకోర్టువరకు వెళ్ళివుండిన పంచాయితీ ఎన్నికలు గత 27 తేది జరిగినవి. కమ్యూనిస్టులు రెండు స్థానాలలోతప్ప తక్కిన అన్నిటిలో పరాజయం పొందారు. ఎన్నికైన సభ్యులు: కాంగ్రెసు:— బొమ్మిరెడ్డి ఓబుల రెడ్డి, గోపనబోయిన పేరయ్య, కలపు పెద్దిరెడ్డి, మన్నేపల్లి వెంకటసుబ్బయ్య, మంచాల చిన వెంకటరెడ్డి, మూరం పాపిరెడ్డి; కమ్యూనిస్టులు:— కమ్మితి వెంకటేశు, చందగిరి సుబ్బారెడ్డి.

—మూరంరెడ్డి వెంకటరెడ్డి

* * *

కొరివెర్ల ప్రాదమికోన్నత పాఠశాల ప్రారంభోత్సవము

ఆత్మకూరు తాలూకా కొరివెర్లలో పాంఘిక సంక్షేమ ప్రాధమికోన్నత పాఠశాల ప్రారంభోత్సవం 4 తేది జిల్లా కలెక్టరు మహమ్మద్ మొహిబుల్లాగారిచే జరుపబడింది. జిల్లాజడ్జి శ్రీ వై. సత్యనారాయణగారు అధ్యక్షతవహించారు.

అధ్యక్షులు ప్రసంగిస్తూ నాలుగు కేల జనాభాగల యీ గ్రామంలో కేవలం స్కూలు లేదు కాబట్టి, యీ స్కూలులోనే పవర్డులు హరిజనులుకాలని విశేషంగా చదువుకోవలసి వుంటుందని, యిది గాంధీజీ ఆశించిన అస్పృశ్యతా నివారణకు దోహదకారియనిఆన్నారు. చుట్టూ 12 మైళ్ళలో హైస్కూలుగాని, మిడిలిస్కూలుగాని లేని యీ గ్రామంలో ప్రారంభమికోన్నత పాఠశాలను ప్రారంభించిన ప్రభుత్వాన్ని శ్రీ సత్యనారాయణగారు అభినందించారు. ఇది త్వరలో మిడిలిస్కూలు కాగలదని ఆశిస్తున్నానన్నారు.

స్కూలుకు ప్రారంభోత్సవం జరుపుతూ, శ్రీ మొహిబుల్లాగారు, ఒకటిన్నర సంవత్సరం క్రితం తాను హరిజనదినోత్సవానికి యీ గ్రామం వచ్చినప్పుడు ప్రాధమికోన్నత పాఠశాల అవసరాన్నిగూర్చి గ్రామస్తులు చెప్పారని, చానిమీదట తాను ప్రభుత్వానికి వ్రాయగా వారు ఆమోదించారని, యిది పదికేల జనాభాకు కేంద్రంగా వున్నదని, త్వరలో యీ పాఠశాల మిడిలిస్కూలుగా అభివృద్ధి చెందగలదని, దానికి తాను కృషిచేయగలనని వుద్ఘాటించారు. సోమల్ ఇన్స్పెక్టర్ స్కూలు బిల్లాలో యిదొక్కటేనన్నారు.

ప్లానింగు ఆఫీసరు శ్రీ మల్లికార్జునంగారు మాట్లాడుతూ యీ స్కూలు అరవ తరగతిలో ప్రారంభోత్సవం నాడు 50 మంది విద్యార్థులున్నారని, వెలాఖరుకు యీ సంఖ్య పెరగవచ్చునని, 220 మంది విద్యార్థులతో యీ పాఠశాల ప్రారంభోత్సవం జరుగుతున్నదని, యీ స్కూలులోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంమాత్రం ప్రభుత్వం మంజూరుచేసియున్నదని, చుట్టూ అయిదారు మైళ్ళ నుండి విద్యార్థులు యీ పాఠశాలకు వచ్చియున్నారని, వీరందరికి మూపూటా భోజన వసతి కల్పించుటకు ప్రభుత్వం హాస్టలు వెల కొల్పగలదని తాజాగాస్తున్నానని అన్నారు. ఈ స్కూలు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుగా మార్పించుటకు కృషిచేసిన రమణయ్యగారాయుడు గారికి హాస్టలు కొరకుకూడా కృషిచేయవలెనని కోరిరి.

తర్వాత గ్రామస్తుల తరపున పి. వెంకయ్యనాయుడుగారు, స్కూలుకొరకు కృషిచేసిన రమణయ్యనాయుడుగారిని మాలాలంకృతులను జేశారు. పిదప రమణయ్యనాయుడుగారు మాట్లాడుతూ మంత్రి శ్రీ పంచవయ్యగారి సహాయాన్ని, ప్లానింగు ఆఫీసరు, కలెక్టరు ప్రభృతుల అభిమానాన్ని వివరించి, స్కూలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన పెద్దలకు కృతజ్ఞతలర్పించారు. —ఓ. వి.

* * *

సూళ్ళూరుపేట వార్తలు

ఈ దఫా ప్రభుత్వం మంజూరుజేసిన పాపుల పబ్లిసిటీ సక్రమంగా పంపకం జరగడం సంతోషించదగిన విషయం. మూరుమంది రైతులు పబ్లిసిటీకొరకు దరఖాస్తులుపెట్టిరి. కాని తాసిల్దారుగారు స్వయంగా పరిశీలించి, మంచి జలవున్న ప్రాంతంలో 24 బావులకు సిఫారసుచేయగా, గత 31 తేది శుక్రవారంలోపై 24 మందికి డబ్బుయిచ్చిరి. ఈ పబ్లిసిటీ పొందడంలో రైతులు అనవసర ఖర్చులకు గురికాకుండడం విశేషం.

* * *

సూళ్ళూరుపేట హైస్కూలు స్థాలో సైన్సు పరీక్షలలో నూటికి 40 మంది వుత్తీర్ణులైరి. హెడ్మాస్టరు శ్రీ యం. వెంకటరమణయ్యగారి కృషివల్లే యీ ఫలితానికి కారణము.

* * *

ఈ సంవత్సరం మందుకొండలపల్లి సూళ్ళూరుపేట పరిసర గ్రామాలలో త్రాగునీటికు మంచినీరు లేక ప్రజలు మరవస్థలం పడుచున్నారు. దొరువులు చెరువులలో నీటిబొట్టు లేనందున పశువులకు త్రాగునీటికు నీరులేదు. గత సంవత్సరం వరదల వీధర్న ఫలితముగా పంటలు సరిగా పండక, కరువుపరిస్థితులు ఏర్పడినవి. పశువుల మేతకు గడ్డికూడా కరువైంది. రైతులు చాలా దీనావస్థలో వున్నారు. పని లోలలలో వర్షం కురవకపోతే, యితర ప్రాంతాలకు సూళ్ళూరుపేట తాలూకా పశువులు పలపపోవలసి వస్తుంది. కావున త్రాగునీటి మంచినీరు, పశుపోషణనుగురించి ప్రభుత్వం తక్షణం ఆలోచించవలసివుంది.

* * *

కోటపోలూరు గ్రామంలోకూడ నుంచి నీటి ఎద్దడి ఎక్కువైంది. కొటినీరు అపరిశుభ్రంగావున్నవి. పోతు రామకృష్ణయ్య జరూబంది ఆఫీసరుకు పై విషయాలన్నీ సాకల్యంగా వివరిస్తూ అర్జీ యిచ్చినా, వారు రైతుల కొరను పెదచెవినిపెట్టి, అపరాధము అను భాయపరచారు. కావున జిల్లా కలెక్టరు, రెవిన్యూమంత్రిగారు తోడ్యం కలుగజేసుకొని అపరాధములను రద్దుజేయించి రైతాంగానికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

గంగా కొండయ్య,
కార్యదర్శి,
ఆత్మకూరు తాలూకా
ప్ర. సో. పార్టీ.
వాసిలి

* * *

కందుకూరు క్రిమినల్ కోర్టులు

నంద సంవత్సరాలకుగాను కందుకూరులో

—కొరవ 10 పేజీలో

నెల్లూరు జిల్లాలో మొదటి హరిజన ఎం. ఏ.

కోవూరు తాలూకా కాటూపల్లి వాస్తవ్యుడు హరిజన విద్యార్థి పళ్ళా వరపయ్యగారు ఎం. ఏ. పరీక్షలో వుత్తీర్ణులయ్యారు. నెల్లూరు జిల్లాలో ఎం. ఏ. డిగ్రీపొందిన ప్రధమ హరిజనుడు యీ వరపయ్య. ఇతను వీరుగ పట్టయ్య హాస్టలు శిష్యుడుగూడా గావడం ఆ హాస్టలుకు, పట్టయ్యగూడా గొరవాన్ని కూర్చే విషయం. ప్రధమ హరిజన ఎం. ఏ. గా కీర్తిగాంచిన వరపయ్యను అభినందిస్తున్నాను.

* * *

పట్టాపాలెములో ప్రాథమికోన్నత పాఠశాల

పట్టాపాలెములో ప్రాథమికంగా వున్న పాఠశాలను నుండినీరుసే గ్రామస్థులు వాదుకొనుచున్నారు. ఈ పాఠశాల 1940 లో పంచాయితీబోర్డు చట్టూ ప్లింథ్ ఫారం కట్టించియున్నారు. అది పంచాయితీ ఆజమాయిషీలోనేవుంది. కాని యీ పాఠశాలను యిటీవల గ్రామోద్ధరణం సుబ్బరాఘవయ్యగారు విస్మరించుకొని, పంచాయితీ ఆజమాయిషీనుండి తొలగించవలసిందిగా అర్జీపెట్టుటతో, మంచినీటి ఎద్దడితో దురవస్థలు పొందుతున్న కోటపోలూరు గ్రామస్థులు ఆందోళనచెందియున్నారు. ఈ సమస్యను పంచాయితీబోర్డువారు ప్రజానుకూలంగా పరిష్కరించగలరని ఆశింపబడుతున్నది.

—యంటి రామలింగం.

* * *

కావలి భరతనాట్యం

లలిత కళాసమాజమువారి ఆధ్వర్యమున 1 తేది జరిగిన కుమారి నిర్మల, కుమారి పాపల భరతనాట్య ప్రదర్శనం, ముఖ్యంగా బాల గోపాల తరంగము ఆద్యంతంగావుంది. రసజ్ఞుల మన్ననలను పడసింది. కర్ణగారి మృదంగము, సుబ్బన్నగారి వయొలిన్ సాట్యంతో కృతిక్కి రంజకత్వం కల్పించినవి. నృత్యంచేసిన చిరంతివు లిరువురూ సువర్ణ పతకాలతో బహూకరింపబడిరి.

—ఒక రసజ్ఞుడు

* * *

ముంగమూరు బావులు

బావుల త్రవ్వకం, కొలిచిమట్టు మట్టి తోలకం తిర్మానాలు పంచాయితీ పథ్యులందరికి తెలియకుండానే జరిగింది. నూటికి 16

—కొరవ 8 పేజీలో

జనవాణి

ఈ శీర్షికక్రింద వివిధ సమస్యలనుగూర్చి పాఠకులు చర్చించవచ్చు. తమ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చవచ్చు. వ్యక్తిగత దూషణలకుమాత్రం యిది వేదికకాదు. —సం. జ. రై.

అమెరికా పాలపొడి అమ్మకం

రెండు మాసములక్రిందట విషపు చేటరు పంపణంచేసిన పాలపొడిడబ్బాలు చాలమటుకు లిస్కట్ ఫ్యాక్టరీలు చేరుకున్నవి. ఫిబ్రవరి 24 రూపాయల వంతున అమ్ముకొన్న ప్రజాపంస్థలుకూడ ఇట్టి అవినీతికి పాల్పడినవారిలో వుండుట శోచనీయము. కంచే చేనుమేస్తున్నది. పోలీసు శాఖవారు విచారణ జరిపించుట న్యాయము.

—వెన్నెలకంటి రాఘవయ్య

వాసిలి చెరువు ఆయకట్టు దార్లపై అపరాధములు రద్దుజేయాలె

ఆత్మకూరు తాలూకా వాసిలి చెరువు ఆయకట్టుదార్లయిన, వాసిలి, కొండమాది కొండూరు, కోలగట్ల, పెరమన గ్రామాలరైతులు బ్రిటిష్ ప్రభుత్వ హయాములనుండి, తమపైర్లకు నీరుచాలనప్పుడు భూగ్రేరుపు మట్టికట్టనిర్మించి సాంప్రదాయ సిద్ధంగా నీరు పారించుకొనుచుండిరి. అట్లా నీరుపారించుకోవచ్చునని ప్రభుత్వ వుత్తరువులుకూడ వున్నవి. ఇటీవల ఆ రైతులు రు. 3 లక్షలు ఖర్చుపెట్టి ఆయిలు యింజనులతో, వర్షాభావ సమయంలో, నీరు తోడి, స్వశక్తితో పైర్లు పండించుకొన్నారు. దీనివల్ల ఎవరికీ నష్టం కలుగలేదు. ప్రభుత్వానికి వూర్తిస్థిస్తు పనులంకేముకొనే లాభంకలిగింది.

కాని తమ వుత్తరువులు లేకుండా భూగ్రేరు నుండి నీరు తోడుకున్నందుకు రైతులపై కినిసి, రవెన్యూ అధికారులు, ఏవాడులేనిది యీ పంచక్యం, అపరాధములు విపరీతంగా విధించారు. ఈ చర్య అధిోత్పత్తికృషికి భంగకరమైనది.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణ డిపో
మా "భువనేశ్వరి" సుగంధాలు (రిజిస్టర్డు) పక్షవాతం, రుమ్మవాతం, చన్ను, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో క్రెడిమార్కులగల ఔషధములమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుము — యింతకు మించినది ప్రపంచములో లేదు.
ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'భిషక్' కాకర్ల వెంకటప్పయ్య
పక్షవాతస్పెషలిస్టు (రిజిస్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 322, కాకర్లవారిపేట, నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దుర్గాణమాదవీధి - పైలాపూరు - మదరాసు-4. ఫోన్ నం. 71354 లు.
బ్రాంచి:- 7, పారంగపాణిపోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

నెల్లూరు వార్తలు

ఏమార్చకుడు

శ్రీ గోపాలరెడ్డిగారు నెల్లూరు వస్తున్నారు

శాసన సభ్యులు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ దొడ్డా వెంకట గోపాల రెడ్డిగారు 16 వ తేదీ ఉదయం 5-30 గంటలకు నగరానికి వస్తున్నారు. వారు 16, 17, 18 తేదీలలో నెల్లూరులోనూ, 19 వ తేదీ కావలిలోనూ పర్యటిస్తారు.

19 వ తేదీ ఉదయం 7-30 గంటలకు కావలి నుండి బయలుదేరి, 10 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. 10 గంటలకు కోర్టు ఆవరణలో బహిరంగ సభ జరుగుతుంది. ఆ సభలో శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తారు.

కావలి కళాశాల

కావలి కళాశాల ఇ. 5. పరీక్షకు 62 మంది విద్యార్థులు హాజరు కాగా, 17 మంది పుట్టినట్లయ్యారట. అంటే సూటికి 29 మంది పుట్టినట్లయ్యారన్నమాట. తెలుగులో ఒకరు ప్రథమ శ్రేణిలో, ముగ్గురు ద్వితీయ శ్రేణిలో, గ్రూపులో ఒకరు రెండవ శ్రేణిలో పాసయ్యారు.

ఎకౌంటెన్సీ డెమాంస్ట్రేటర్ 35 మంది విద్యార్థులకుగా 23 స్టూడెంట్స్; హిస్టరీ డెమాంస్ట్రేటర్ 27 మందికి 19 మంది ఫ్యాపయ్యారట.

ఇంటరు ఫలితాలు మాత్రం తెలియలేదు. అయితే సూటిగా 14 మంది మాత్రం పుట్టినట్లు నగరంలో కళాశాల వారి వార్తా నివేదికలు చెబుతున్నాయి!

పాసయ్యారని చేదుకబుర్లలోనూ శ్రేష్ఠ పుత్రులూ, చదువులోనూ మాకేం తీసిపోరు అని నిరూపించారు!

స్కూల్‌ఫైనల్ ఫలితాలు

ఆదివారం వెలువడించిన స్కూల్‌ఫైనల్ ఫలితాల వివరాలు దిగువ యిస్తున్నాము.

పరీక్షకు కూర్చున్నవారు	పాసయినవారు	పాసు శాతం
ఇంగ్లీషు 544	271	50
తెలుగు 516	335	65
సంస్కృతం 4	3	75
హిందీ 21	11	52
ఉర్దూ 5	5	100
పార్టు II 520	255	49

వి. ఆర్. కాలేజి ఫలితాలు

బి. యస్సీ

పట్టభద్రులు	పరీక్షకు కూర్చున్నవారు	ఉత్తీర్ణులు	సూటికి
కామర్స్ (ఆనర్స్)	41	32	78
కెమిస్ట్రీ, కెమిస్ట్రీ (ఎప్లయిడ్)	18	14	78
జాలజీ, బాటనీ (ఎప్లయిడ్)	19	11	58

కామర్స్ ఆనర్స్‌లో 12 మంది, కెమిస్ట్రీ కెమిస్ట్రీలో 7 మంది (వీరిలో 65 శాతం; కామర్స్‌లో 7 మంది, జాలజీలో ఇద్దరూ ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

బి.ఏ. యూనివర్సిటీది:—

కాస్ట్ లో 544 మంది విద్యార్థులు పరీక్ష వ్రాస్తే 165 మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే సూటిగా 30 మంది పరీక్షలో నెగ్గినట్లన్నమాట.

ఇందులో మొదటి 60 మార్కులలోపు ఎక్కువమంది 13 స్టూడెంట్స్; మొదటి 50-60 మార్కులలో 10 మంది; మొదటి 60 మార్కులకంటే ఈ క్లాసులో ఒక్కరు కూడా లేరు. 102 మంది తప్పినట్లున్నారు.

శ్రీ యూనివర్సిటీ పరిధిలోనుండి కళాశాల, విద్యార్థులందరూ ఇలా ఘోరంగా తప్పటానికి కారణం ఏమిటో తెలియదు. ఇ. ఏ., ఇంటర్ ఫలితాలు 108-110 వరకు వచ్చాయి. అంటే సూటిగా 60 శాతం ఉత్తీర్ణులయ్యారన్నమాట. అక్కడ ఇలా ఎందుకు జరిగిందో తెలియదు. ఇ

శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం - నెల్లూరు

★

1-7-1958 తేదినుండి

మరల తెరువబడును

★

ఎంబ్రాయిడరీ, మిషన్‌కుట్టు, నేతశ } రెండు సంవత్సర ముల కోర్సు

ప్రవేశ రుసుము 1/-
స్కాలరుశేకం 2/- } చెల్లించవలెను.
ప్రతి నెల

హాస్టలువసతులు కలవు. చేరదలచు కున్నవారు నెల 1-కి మనిషికి రు. 18/- చెల్లించవలెను.

అవసరత గలవారికి ఉచితవిద్య, ఉచిత భోజన వసతులు.

వయస్సు 17 సంవత్సరములకు మించ కూడదు. చదువు కనీసము 8-వ తరగతి గాని, 3-వ ఫారము గాని ప్యాస్ అయి వుండవలెను.

గవర్నమెంటు పరీక్షలకు పోకుండా కవి నేర్చుకొని జీవించదలచువారికి పై అర్హతలు అన్వయించవు.

యి. యస్. యల్. సి. పరీక్షకు తరి ఫీదు యివ్వబడును. అంబర్‌చర్కాలో శిక్షణ యివ్వబడును.

దరఖాస్తులు 25-6-58 తేదిలోపల యీక్రింది అడ్రసుకు పంపవలెను.

హరిజనినగర్
నెల్లూరు
9-6-58. } పి. వసుంధర, సూపరింటెండెంటు.

హెచ్చరిక

*

వాళ్ళర్త అయిన తస్నీరు పిచ్చయ్యకుమార్తు చెంచురామయ్యకు షుమారు 4 మాసములుగా జబ్బుచేసివుండి మతిస్థిమితము లేక ఇంట్లో లేనిపోని గలాటాలుచేస్తూ తరారుగా తిరుగుతూ మాకు వుండుకున్న ఆస్తిని వాండ్ల బంధువర్గం - స్నేహితులు ప్రోత్సాహంవలన తను ఆస్తిపరాధీనము చేయదలచినట్లు రూమరు కలుగజేసివున్నారు. మాకుటుంబంమీద ఏలాటి ఋణములులేవు. మాకు స్థిరాస్తులుగాక, మాకు జీవనలవలన షుమారు రూ. 3000/- ల వరకు రావలసివున్నది. యీ ఆస్థిమీద ఎవ్వరేకాని అడుమానం, వడ్డిభోగ్యం, విక్రయములు వగైరాలు పెట్టించుకోనకూడదు. అట్లు పెట్టుకొన్నను అవిచెల్లనేరవు. ఇది నేను నిరార్థముగా వ్రాయించినది.

ఇట్లు,

తస్నీరు చెంచురామయ్య భార్య

,, వెంకటసుబ్బమ్మ, ఆత్మకూరు.

ఆవులు కనుపడలేదు

*

ఒకటి యర్రిజాలఆవు. రెండుయీతలది, సన్నటి వంగకొమ్ములు; రెండవది తెల్లపెయ్య యింకా కట్టలేదు. సన్నగోలుగా వుంటుంది. కొమ్ములు వస్తూవున్నవి. చెవుక్రింద వాతవేసి వున్నది. పీటిరెంటిని షుమారు నెలరోజుల క్రితం గూడూరుసమీపం పగుటూరులో మేపు కోసం తోలిపెట్టగా తప్పిపోయినవి. పొడిచి తెలిపినవారికి రూ. 10/- లు బహుమతిగా యిస్తాను.

మేడికొండ అంకమనాయుడు,

పెరమకొండ,

దామరుహాట్టు - నెల్లూరుజిల్లా.

గూడూరు వార్తలు

*** మా విలేకరి ***

ఆంధ్రబ్యాంకు ఏజెంటుకు వీడ్కోలు

గత మూడేండ్లుగా ఆంధ్రబ్యాంకు గూడూరుశాఖ ఏజెంటుగావుంటూ అందరి ఆదరాభిమానాలను, మన్ననలను వడసిన శ్రీ యస్. సూర్యనారాయణగారు బదలీ కాబడిన సందర్భంలో వారి గౌరవార్థం, గూడూరు మైకాయజమానులు, పురప్రము ఖులు కలసి గత నెల 29 తేది సాయంత్రం వక్కాని తేనీటివిందు చేశారు. వీడ్కోలుసభకు శ్రీ సి. వి. కృష్ణయ్య అధ్యక్షతవహించారు. శ్రీ రావుగారి సుగుణగణాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు ఇ. సురేంద్రనాథ్, పూడి వీర రాఘవయ్య, కె. యల్. యన్. రెడ్డిగారలు మాట్లాడారు. అతిథి శ్రీ సూర్యనారాయణ రావుగారు తమ కృతజ్ఞతను తెలిపారు.

ఆంధ్రబ్యాంకి కార్యాలయాన్ని 'బ్రాంచి' హోదానుండి 'సబ్ ఆఫీసు' గా తగ్గిస్తూ, సీనియర్ ఏజెంటు లేకుండా, ప్రస్తుతపు సబ్ ఏజెంటుచేతనే కార్యాలయాన్ని నడిపించే టట్లు తెలుస్తున్నది. ఆంధ్రబ్యాంకు గూడూరు శాఖను 'బ్రాంచి' గానే వుంచవలసినదిగా బ్యాంకు హెడ్డాఫీసును కోరుతున్నాము.

* * *

చోరీకేసుల్లో శిక్షలు

గత నెల 25 తేది సాయంత్రం గూడూరు టౌనుపోలీస్, గూడూరు రైల్వేస్టేషను, బస్ స్టాండు ప్రాంతాలలో నలుగురిని అరెస్టుచేసి సోదా చేయగా, నాలుగు నెలల క్రితం గూడూరు వెంకటేశ్వరస్వామి దేవాలయంలో చోరీపోయిన ఆభరణాలన్నీ దొరికినవి. ఈ నలుగురు, నెల్లూరు కామాటివీధిలోని యస్. అమీర్ అహ్మద్ వురఫ్ అమీర్, గుంటూరు జిల్లా పొన్నూరు సబ్‌తాలూకా యింటూరు గ్రామస్థుడు నాగళ్ల పిచ్చయ్య వురఫ్ రామారావు, ఒంగోలు వాస్తవ్యుడు కె. సుబ్బారావు, గూడూరు వాస్తవ్యుడు వెల్లటూరు బాలకృష్ణయ్య అని తెలుస్తున్నది.

వీరిలో అహమ్మద్ "అమరాంజనం" తయారుచేసే యజమానిగా వుంటూ, మిగతా ముగ్గురూ అతని ఏజెంట్లుగా పనిచేస్తూవున్నట్లు ఒక బూటకపు నాటకాన్ని ఆడుతూ, విజయవాడ-మదరాసుల మధ్య రైళ్లలోనూ, యీ మధ్య పట్టణాలలోని బస్‌స్టాండ్‌లలోను మందులమ్మే నెపంతో తిరుగుతూ, నేరాలు చేస్తూ వచ్చారట. వీరివద్ద, నెల్లూరు నవాబ్ పేటలో ముంగమూరు రాధాకృష్ణారెడ్డి గారింటిలో చోరీపోయిన సామాన్లుకూడ దొరికినవని తెలుస్తున్నది. వీరిలో నాగళ్ల పిచ్చయ్య అనునతడు గుంటూరు పట్టణంలోని నాలుగు చోరీకేసులలో ముద్దాయిగావుండి, సంవత్సరంనుండి పరారీలో వుండినట్లున్నూ, కె. సుబ్బారావుకూడ ఒంగోలు పట్టణంలో కొన్ని జేబుదొంగతనాల కేసులలో ముద్దాయిగా వుండి పరారీలో వున్నట్లు తెలుస్తున్నది.

పై నలుగురిపై కేసులు పెట్టబడి, గూడూరు సబ్ మేజస్ట్రేటు శ్రీ బి. రామావతారం విచారించి, ఒక్కొక్కరికి ఆరు నాలుగు, రెండు మాసాలచొప్పున కఠినశిక్ష విధించారు.

* * *

సోషలిస్టునాయకునిరాక

సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి. వి. జి. రాజాగారు గత 29 తేది మదరాసునుండి ఢిల్లీకి పోతూ, గూడూరు స్టేషనులో కొంతసేపు ఆగగా స్థానికసోషలిస్టులు, ప్రజాసోషలిస్టులు వారికి పూలమాలలు వేసి, సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల కలయికను సాధించి, దేశ భవిష్యత్తును కాపాడుటకు కృషిచేయవలసినదిగా కోరారు. ఐక్యతాసాధనకు కృషిజరుగుచున్నదనియు, త్వరలో కృషి ఫలించగలదని శ్రీ రాజాగారు చెప్పారు.

* * *

జీవిత బీమాశాఖ

జీవిత భీమాశాఖ సదరన్ జోనల్ మేనేజరు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్యంగారు గత నెల 29 తేది నెల్లూరు సందర్శించిన విషయం, వారి కార్యక్రమం, ఏ కారణంవల్లనో, గూడూరు తదితర దక్షిణ తాలూకాల లోని ఇన్సూరెన్సు ఏజెంట్లకు తెలియజేయబడలేదట. జోనల్ మేనేజరు రాకనుగురించి ఏజెంట్లకు తెలియజేయకపోవడం, వారిని నిర్లక్ష్యంచేయడం విచారకరం. జోనల్ మేనేజరు కార్యక్రమాన్ని, జిల్లాలోని నలుమూలల్లోవుండే ఏజెంట్లకు తెలిసివుండిన, వారంతా నెల్లూరు వచ్చి అధికారితో వ్యాపారాభివృద్ధికి సంబంధించిన మంచిచెడ్డలను గురించి సంప్రదించుటకు అవకాశమిచ్చివుంటే బాగుండేది.

* * *

కోనేపల్లి గ్రామతలారికి జీతంలేదా?

జమీందారీలలోను, అగ్రహారాలలోను పూర్వం జీతాలులేకుండా పనిచేస్తూవచ్చిన గ్రామోద్యోగులకు జమీందారీ రద్దుచట్టం ఫలితంగా, 1949లో ఒకేసారి పదేండ్లజీతాలు మంజూరైనవి. అట్లనే కోనేపల్లి గ్రామోద్యోగులకుకూడా పదేండ్లజీతాలు మంజూరైనవి. కాని ఆ గ్రామ తలారికిమాత్రం జీతం రాకుండా గ్రామాధికార్లు ఆపుతున్నారట. సబ్ కలెక్టరు దీనినిగురించి విచారించి ఆ పేదవానికి న్యాయం కలుగజేయుదురుగాక.

* * *

ఎండదెబ్బకు 3 బిడ్డల మరణం

గత వారంరోజులనుండి గూడూరులో బహు తీవ్రంగా ఎండలు కాయుచున్నవి. మంచినీటి కుళాయిలవద్ద రాత్రింబవళ్లు కాచుకొనివుండి బహుకష్టంతో కాలక్షేపం చేయుచున్నారు. మునిసిపల్ వాటర్‌వర్క్సులోని బావులలో సరిగ్గా ఊటలేనందున త్రాగునీరు సరఫరాయగుటలేదు. ఈ పదేండ్లకు లోపుగా యిటువంటి విపరీతపు ఎండలనుచూడ చూడలేదంటున్నారు.

ఈ నెల 9 వ తేదిన అందినవార్తనుబట్టి వడదెబ్బకు గురయి, ముగ్గురు బిడ్డలు మరణించినట్లు తెలుస్తున్నది.

* * *

విచిత్ర వినోద ప్రదర్శనాలు

కోయంబుత్తూరు వాస్తవ్యులు శ్రీ బి. పి. నంద గారి యాజమాన్యమున గూడూరులో నూతన షక్కీలో "జాయ్‌ల్యాండ్ షోస్" అనే పేరుతో ఒక వినోదప్రదర్శనశాల ఈ నెల 6 తేదిన స్థానిక హై. యం. ఏ. ఏ. అధ్యక్షులు శ్రీ యన్. సుబ్బారెడ్డిగారిచే ప్రారంభించబడింది. ప్రారంభోత్సవం నాడు, ప్రదర్శనశాలల కార్యకర్తలు, రు. 501/-లను గూడూరు శిశుసంక్షేమకేంద్ర విస్తరణకుగా విరాళంగా యిచ్చారు.

శ్రీ యన్. సుబ్బారెడ్డి, మునిసిపల్ కమీషనర్ గారలు వినోదప్రదర్శనశాల నిర్వాహకులను ప్రశంసించారు.

*** పల్లెలు ***

(5వ పేజీ తరువు)

పంటలు తగ్గించి రెండవపెట్టేవారుండగా, 6½ పంటలుమాత్రం తగ్గించినవారికివ్వడం ఆశ్చర్యకరం. అసలు వున్న రెండు పాతబావు లను మంచిస్థితికి తెచ్చుకుంటేచాలు, కొత్త వాటి అవసరమేవుండదు. కాని పంచాయితీ బోర్డువారు బావుల త్రవ్వకం ప్రారంభించారు. రెండవబావి త్రవ్వుతుండగా మూడు అడుగులలోతులో మానవఅస్థిపంజరం బయట పడగా, అచ్చట బావి త్రవ్వవద్దని, వేరొక చోట త్రవ్వమనిచెప్పగా, ఆ పనికూడా పెదచెవినిపెట్టబడింది. 18 అడుగులు త్రవ్వినా నీరుపడలేదు. వరలుమాత్రం కుంచబడి, అసం పూర్ణంగా వదిలిపెట్టబడింది. ఈ విధంగా పంచాయితీధనం దుర్వినియోగమౌతున్నది. జిల్లా పంచాయితీ ఆఫీసరుగారు విచారించవలెను. —కె. వి. రమణారెడ్డి

* * *

కనిగిరి హాస్టలు

కనిగిరి వెంకటేశ్వర సాంఘిక సంక్షేమ హాస్టలులో చేరగోరు, వెనుకబడినజాతుల, షెడ్యూల్డు తెగకులకులాల బీదహైస్కూలు విద్యార్థులు యీ నెల 25 తేదిలోగా దరఖాస్తులు పెట్టుకోవలసినదిగా, హాస్టలు కార్యదర్శి — మేనేజరు శ్రీ జల్లా వెంకటేశ్వర్లు కోరుతున్నారు. కనిగిరి తాలూకా విద్యార్థులకు మాత్రమే అవకాశ మివ్వబడును. హాస్టలు జులై 1 తేది ప్రారంభింపబడును.

గత సంవత్సరం ఆగస్టులో ప్రారంభించబడిన యీహాస్టలు మంచి అభివృద్ధికిరావడం హర్షించతగిన విషయం. కాని యీహాస్టలును ప్రభుత్వం యింతవరకు గుర్తించి, గ్రాంటు లివ్వలేదని తెలుస్తున్నది. గ్రాంటులు లేకపోతే హాస్టలును నిర్వహించడం చాలకష్టం. కావున ప్రభుత్వం హాస్టలునుగుర్తించి, గ్రాంట్లు మంజూరుచేయడం తక్షణావసరం.

కనిగిరి. —జల్లా వెంకటేశ్వర్లు

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

జూన్ 17 తేది మొదలు జులై 16 తేది వరకు ఆషాఢమాసము.

అర్ఘ

ధాన్యాదులకు గిరాకి.

అరిష్ట

చోరులోగాగ్ని భీతులు కలుగును.

మృగశిరకార్తె

జూన్ నెల 21 తేదివరకు మృగశిరకార్తె.

జూన్ నెల తిథులు

14 శని	ద్వాదశి	ఉ. 9-10	వరకు.
15 ఆది	త్రయోదశి	ఉ. 10-34	వరకు.
16 సోమ	చతుర్దశి	మ. 11-38	వరకు.
17 మంగళ	● అమావాస్య	మ. 12-17	వరకు.
18 బుధ	ఆషాఢశుద్ధ పా.	మ. 12-30	వరకు.
19 గురు	విదియ	మ. 12-13	వరకు.
20 శుక్ర	తదియ	మ. 11-30	వరకు.

పొలాలన్నీ ప్రభుత్వ కర్మాగారాలు రైతులంతా ప్రభుత్వ కూలీలు

కృశ్చేవ్ కొత్త వ్యవసాయ విధానం

వియన్నా - సోవియట్ రష్యాలో మెషీన్ ట్రాక్టర్ స్టేషన్ల పూర్తి పునర్వ్యవస్థీకరణతో - దాని ఫలితాలకు నిశితా కృశ్చేవ్ ప్రతిపాదనలను సుప్రీమ్ సోవియట్ శాసనంగా రూపొందించకముందే అవి అమలు జరిగిపోవటం దృష్ట్యా - సోవియట్ వ్యవసాయ విధానంలో తీవ్రమైన మార్పులు సంభవమని సోవియట్ పత్రికలు సూచిస్తున్నవి.

మెషీన్ ట్రాక్టర్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణను గురించి, ఆ స్టేషన్ల సాధన సామగ్రినంతా సరాసరి సమష్టి క్షేత్రాలకు బదిలీ చేయటాన్ని గురించి దేశవ్యాప్తంగా చర్చించవలసిందిగా కృశ్చేవ్ యిచ్చిన పిలుపు ననుసరించి సమష్టి వ్యవసాయవిధాన ప్రాతిపదిక స్వరూపాన్నే మార్చివేయగల ప్రతిపాదనలు బహుళ ప్రచారమైనవి.

ఈ విధంగా ప్రచారమైన ప్రతిపాదనలను అనుసరించటమే జరిగితే సమష్టి వ్యవసాయ క్షేత్రాలు కాస్తా, ప్రభుత్వ క్షేత్రాలుగా మారిపోగలవు. ఆ విధంగా వ్యవసాయంపై ప్రభుత్వ పిడికిలి మరింత దృఢంగా పడిపోతుంది.

సమష్టి క్షేత్రానికీ - ప్రభుత్వ క్షేత్రానికి చాలా వ్యత్యాసముంది. సమష్టి క్షేత్రం ఒక తరహా సహకారవ్యవస్థ. ఇందులోని రైతులు తమ క్షేత్రంలోని కొంత గ్రాసాన్ని, పశువుల్ని, పొలంలో పనిచేసినందుకు తమకు లభించిన వాటాలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి ముట్టచెప్పుకుంటారు. యీ రైతు సభ్యులంతా ఒక ఛైయిర్మన్‌ను యెన్నుకుంటారు. అతడే క్షేత్రంమీద అజమాయిషీ చేస్తాడు. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం అల్లాకాదు. ఇది ప్రభుత్వంయొక్క సొంతం. దీన్ని నిర్వహించేది ప్రభుత్వమే. ఇందులో పని చేసేవాళ్ళు కేవలం జీతగాళ్ళు మాత్రమే.

గడచిన సంవత్సరాలలో సమష్టి వ్యవసాయ క్షేత్రాలు మెషీన్ ట్రాక్టర్ స్టేషన్లమీద ఆధారపడివుండేవి. మెషీన్ ట్రాక్టర్ స్టేషన్లు అంటే — వ్యవసాయానికి అవసరమైన భారీ యంత్రాలువుండే ప్రభుత్వ వ్యవసాయ పరికరాల కేంద్రాలు. ఇటువంటి ఒక్కొక్క మెషీన్ ట్రాక్టరు కేంద్రం కొన్ని సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు యంత్రాలుసరఫరా చేస్తుంది. ఆ విధంగా ఈ క్షేత్రాలమీద రాజకీయంగా పెత్తనం చలాయిస్తుంది. అయితే ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలకుమాత్రం సొంత పరికరాలు సమకూర్చబడినవి.

ఇప్పుడు కృశ్చేవ్ పథకం ప్రకారం మెషీన్ ట్రాక్టర్ కేంద్రాలన్నీ రద్దయి వారి యంత్రాలన్నీ సమష్టిక్షేత్రాలకు చెందుతవి. అంతమాత్రాన సమష్టిక్షేత్రాల స్వతంత్రప్రతిపత్తి బలపడుతుందని భావించరాదు. సమష్టి క్షేత్రాలపై ప్రభుత్వ అజమాయిషీలో మార్పులు ప్రవేశపెట్టటంలో, ఇంకా విస్తృత కేంద్రీకృత మొనర్చటంలో — ప్రభుత్వ ఆధిపత్యం ఏవిధంగానూ బలహీనపడరాదని అధికారయుత సోవియట్ వ్యాఖ్యానాలు స్పష్టం చేస్తున్నవి.

జనవరి 23 వ తేదీన తన వ్యవసాయ పథకాన్ని వివరిస్తూ కృశ్చేవ్ ఒకప్పుడు సమష్టి క్షేత్రాలమీద మెషీన్ ట్రాక్టరు కేంద్రాలు చలాయించిన పెత్తనం వదలుకోవటం జరగదని ఉద్ఘాటించాడు. ఆయన ఇట్లా ప్రకటించాడు: "ఇంతకుముందు సమష్టి క్షేత్రాలలో ఉత్పత్తికి సంబంధించిన వాటితో అత్యధిక సమస్యలు మెషీన్ ట్రాక్టరు స్టేషన్లలో నిర్ణయించబడితే ఇప్పుడు ఈ సమస్యలు రేయాన్ ఎగ్జిక్యూటివ్ (స్థానిక ప్రభుత్వ) కమిటీలలో నిర్ణయించబడాలి."

కృశ్చేవ్ శాసనం ఆ విధంగా వుండగా, వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలు ఎన్నికైన కౌన్సిళ్ళద్వారా నిర్ణయించబడాలని ఒకానొక సమష్టి క్షేత్రం చెయిర్మన్ ఎం. గోవరెంకోవ్ ప్రవ్దాలో వ్రాశాడు. మరొక మెషీన్ ట్రాక్టరు స్టేషన్ అధికారి ఎ. గోగోలెయేవ్ యిజ్వెస్తియాలో వ్రాసిన వ్యాసంలోకూడా పై విధంగానే వాదించాడు. సమష్టి క్షేత్రాలలో సరాసరి జోక్యం కలిగించుకోటానికి రెయాన్ ఎగ్జిక్యూటివ్ కమిటీలకు హక్కు లేదు అని ఆయన అన్నాడు.

ఈ అభిప్రాయాలకు ప్రవ్దా యిజ్వెస్తియా పత్రికలు మండిపడినవి. సమష్టి క్షేత్రాలకు హెచ్చు అధికారం కావాలి అనేదానిలో సమష్టిక్షేత్రాల ప్రభుత్వ నాయకత్వాన్ని బలహీనపరచే ధోరణి నిక్షిప్తమై వున్నది అనే సిద్ధాంతాన్ని యీ రెండు పత్రికలూ వివరించినవి.

నిజానికి, సమష్టిక్షేత్రాలను "ఉన్నత సోషలిస్టు స్వరూపం"లో అంటే ప్రభుత్వం ఆస్తిగా పునర్వ్యవస్థీకరించటానికి అవలంబిస్తున్న తొందరపాటంతా - వ్యవసాయంమీద సోవియట్ ప్రభుత్వానికి కఠినతరమైన, అత్యంత సమర్థవంతమైన పెత్తనం కట్టబెట్టటానికి ఒక ఎత్తుగడమాత్రమే.

అందుచేత, గత కొలదిమాసాలలో ఎందరో సోవియట్ అధికారులు, రచయితలు - పైనుంచి ఏ విధమైన విమర్శ లేకుండా సమష్టి క్షేత్రాలు మెషీన్ ట్రాక్టర్ కేంద్రాల యంత్రాలు పొందటంతో, అవి - సమష్టి క్షేత్రాల ప్రభుత్వ క్షేత్రాల అవస్థాంతర దశలో పడినవని వ్యాఖ్యానించుట ప్రారంభించారు. అంటే సమష్టి క్షేత్రాలనుకూడా ప్రభుత్వం భుక్తం చేసుకోవటంలో ట్రాక్టర్ స్టేషన్లను వాటికి భుక్తం చేయటం ఒక దశ అన్నమాట. అంతేకాకుండా, సమష్టి క్షేత్రాలలో ప్రభుత్వ క్షేత్ర పద్ధతులు ప్రవేశపెట్టే ప్రతిపాదనలను అధికార పత్రికలు ప్రచురించినవి.

సమష్టి క్షేత్రాలనేవి ప్రభుత్వ క్షేత్రాలకు అవస్థాంతర దశఅనేదే ఆదినుంచీ సోవియట్ ప్రభుత్వవిధానం. సోవియట్ వ్యవస్థయొక్క అంతిమలక్ష్యం రైతులను భూములులేని కూలీలుగా మార్చటం — అంటే వ్యవసాయ పరిశ్రమలో రైతులు కార్మికులౌతారన్నమాట. ఈ పరిణామాన్ని నివారించగలిగింది కృశ్చేవ్ కార్యక్రమంలో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ ఏమీ లేదు. —బెంజమిన్ వెస్ట్

వార్తలు - వ్యాఖ్యలు

(4 వ పేజీ తరువాత)

మరొకవైపు తాము స్వచ్ఛమైన జాతీయ వాదులమంటారు కమ్యూనిస్టులు. అమృతసర్‌లో చేసిన తీర్మానాలద్వారా నిరూపించ లేయజాలస్తారు. ఈ గోముఖ వ్యాఘ్రాలను భారతీయులు కనిపెట్టివుండవలసిందే!

* * *

శేషశ్లా తాలూకా ప్రజ్ఞాగ్రామ ఉపాధ్యాయుడు మంచిపని చేశాడు. బ్యాంకులధవనానికి గ్రామస్థులు సహకరించకపోగా, చేసిన వాగ్దానాలు చెల్లించకపోగా — అవి చెరశేరేవరకు తాను నిరాహారదీక్ష సాగించగలనని కూర్చున్నాడు. మూడురోజుల ప్రాయోపవేశం అద్భుత ఫలితాన్నిచ్చింది. గ్రామస్థులు భవననిర్మాణానికి పూనుకున్నారు. ఉపాధ్యాయుడు నిరాహారదీక్ష విరమించాడు.

జీతాలు పెంపకానికి హక్కులసాధనకు బెదిరింపుసాధనంగా నిరాహారదీక్ష ప్రయోగింపబడుతున్న యీ రోజులలో, ఒక నిర్మాణాత్మక కృషికి, అందులో పాఠశాల అభివృద్ధికి ఒక వుపాధ్యాయుడు యింత పట్టుదల చూపడం గొప్పవిషయం. ఇది వుపాధ్యాయ బృందానికి ఆదర్శప్రాయమైన విషయం.

* * *

కేరళలో కమ్యూనిస్టుపార్టీ తన నిజరూపాన్ని యిప్పుడిప్పుడే బయటపెడుతున్నది. ప్రస్తుతం విద్యామంత్రిగావుంటున్న ముండస్సేరి 1954లో రష్యాకుపోయి, అచ్చట విద్యావిధాన విశిష్టతనుగూర్చి కేరళలో ఒక మిత్రునికి వ్రాసిన లేఖలను ప్రస్తుతం పదవతరగతి పాఠ్యపుస్తకంలో భాగంగా ప్రచురిస్తున్నారట. క్రమక్రమంగా కేరళ విద్యార్థులు కేవలం రష్యాచరిత్రను, కమ్యూనిస్టుదేశాల చరిత్రలనే చదువుకోవలసి వుంటుంది గాని, వేరేవిషయాలు చదివే అవకాశముండదు. ఇలాంటి మార్పు ప్రవేశంగంలో కమ్యూనిస్టు పార్టీ తెస్తుంది. ఆదిలోనే దీనికి తగినవాతవేయడం అవసరం.

* * *

ఈ సంవత్సరం కానవస్తున్న ఉష్ణోగ్రత ముందెన్నడూ లేదనే చెప్పవచ్చు. మామూలుకంటె యీ యేడు ఎండలు ముదిరిపోయాయి. రోహిణీకార్తె వెళ్ళి, మృగశిర వచ్చినా, దేశం కాస్త చల్లబడవలసిందిపోయి, నిప్పులవర్షం కురుస్తున్నది. ఇప్పటికి నాలుగు తొలకరి చినుకులుకూడా పడలేదు. వాతావరణ శాస్త్రజ్ఞుల జోస్యం ప్రకారం, యింతలో తొలకరి ప్రారంభమయ్యేటట్లు లేదు. ఉష్ణోగ్రత వైపరీత్యం మొదట దక్షిణాదిలోకంటె, ఉత్తరాదినే ఎక్కువగా కనుపించింది. రాజస్థాన్, ఢిల్లీలలో ఉష్ణోగ్రత ఎక్కువగావుంది. ఉత్తరప్రదేశ్‌లో, బీహారులో, రాజస్థానులో, పశ్చిమ బెంగాలులో అగ్నివర్షం కురుస్తున్నది. వడదెబ్బకు, బీహార్, పశ్చిమ బెంగాలులో వందలాది బలిఅయ్యారు. మందులోడలకు చెరువులు ఎండిపోతున్నాయి. బావులు యింకిపోతున్నాయి. పైర్లు మలమల మాడిపోతున్నాయి. త్రాగడానికి గుక్కెడు మంచి నీళ్ళుకూడా దొరకడంలేదు. కడవనీళ్లు కొన్ని రూపాయలుపెట్టి కొనుక్కోవలసిన దుర్గతి పట్టున్నది.

ఈ వైపరీత్యం ఒక్క ఉత్తరాదికే పరిమితం కాలేదు. ఆంధ్రప్రదేశ్‌లోకూడా ఉష్ణోగ్రత 121 డిగ్రీలకు (భద్రాచలంలో) చాగింది. భద్రాచలంలో, మంగళగిరిలో, బెజవాడలో, గుంటూరులో, ఒంగోలులో, నెల్లూరులో, గూడూరులో వడదెబ్బకు కొందరు మరణించారు. పరిస్థితి యిదేవిధంగా ఒకటి రెండు వారాలుంటే నిప్పుల వర్షానికి ఎంతమంది ఆహుతి కాగలరో చెప్పలేము.

వార్తలు

● వారం రోజులలో భూసంస్కరణల బిల్లును ప్రకటిస్తామని ఆంధ్ర రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు చెప్పారు. ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించిందని కూడా వారు ఆశాభావం వెలిబుచ్చారు.

● మదనపల్లికి 12 మైళ్ల దూరంలో, సముద్రమట్టానికి 4200 అడుగుల ఎత్తు వున్న హార్స్లీహిల్‌ను వేసవి విశ్రాంతికేంద్రంగా రూపొందించుటకు ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించి, చురుకుగా ఏర్పాట్లు సాగిస్తున్నది. ఆంధ్రరాష్ట్ర ఆవతరణ సమయంలోనే యీ సూచన వచ్చిందిగాని, ఎందువల్లనో అప్పుడు వాయిదా పడింది.

● అలీఘర్ విశ్వవిద్యాలయంలో నలుగురు విద్యార్థినులు ఎం. ఏ. పరీక్షకు కూర్చొని ప్రథమ శ్రేణిలో వుత్తీర్ణురాలైనారట. వివాహమైతే విద్యనాశనమౌతుందని సామెత. పాత సామెతలను మార్చుకోవలసిన రోజులు వచ్చాయి.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 413 of 57 So. 119 of 52

పుచ్చలపల్లి కోటారెడ్డి —వాది.

గంగపట్నం నరసయ్య —ప్రతివాది.

ప్రతివాది తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టులో 16—6—58 తేదీ యీలం జరుగబడును.

షెడ్యూలు:— కోవూరు తాలూకా వూటుకూరు మజరా కొత్తవారిపాలెం గ్రామంలో [తూ] పుచ్చలపల్లి బలరామిరెడ్డి మెట్ట స్థామి [ద-ప] నెల్లూరు రామమ్మ మెట్టభూమి [వు] దక్కా అయిగాడి స్థలం. ఈ హద్దుల లోని 60 అంకణములు స్థలమున్నూ, యిందు లోని 2 అంకణములు పూరి చపారమున్నూ, యిందులోని తాటివగైరా నానావిధ వృక్షములున్నూ సహాయపాటు రూ. 250/- లు.

—సింగంపల్లి రామమూర్తి—వాదిఅడ్వకేటు.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

O. S. 202 of 50. E. P. 221 of 55.

(3) బొమ్మ వీరరాఘవయ్యవగైరా —వాదు.

(1) షేకు రాజాసాహెబు వగైరాలు (57) షేకు ఖాదరుబి W/O షేకు మీరాసాహెబు —ప్రతివాదులు.

యీ నెంబరున 57-వ ప్రతివాదికి బి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తియొక్క విక్రయ విషయమై సేలునోటీసుల జారీనిమిత్తం 1—7—58 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేది పగలు 10 గం॥కు పై కోర్టువారిఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను.

—యం. రామకృష్ణయ్య - వాదుల అడ్వకేటు.

రామకృష్ణ ట్యుటోరియల్ కాలేజి - ఒంగోలు

(స్థాపితము : : 1952)

బోధనతరగతులు — ప్రీ యూనివర్సిటీ - యస్. యస్. యల్. సి — మెట్రిక్

క్రమశిక్షణతో విద్యార్థులను తరిఫీదుచుట - తరచు పరీక్షలు పెట్టుట - వెను బడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ - లెబొరేటరీ - హాస్టలు - లాడ్జింగువసతి - ఘనమైన ఫలితములు - యీ కాలేజి ప్రత్యేకతలు. 3, 4, 5 ఫారములవరకుచదివి చాలించినవారు - 8-వ తరగతి పాసుఅయినా - తప్పినా - ఒక్క సంవత్సరములోనే మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులగునట్లు చేయగలము. వివరములకు :-

—ప్రిన్సిపాల్ - కె. వి. నరసింహారావు - బి. ఏ. యల్. యల్. బి

అన్నిరకాల
అచ్చుపనులకు
జమీన్ రైతు
నెల్లూరు
ఫోన్ : 54

కావలి సబార్డినేట్ జడ్జికోర్టులో

O. S. No. 94 of 1957.

మార్తిని చినవెంకటప్పా నాయుడు వగైరాలు —వాదులు.

(4) తిరుకలూరు యల్లమంద (9) అ. మూర్తిరాజు (10) అ. సుబ్బయ్య (14) పేట పీరయ్య (15) అ. బాలకృష్ణయ్య (16) ముత్యాల బాలయ్య (23) తిరుకలూరు పాపరాజు (24) ముత్యాల యల్లమంద (25) గుడ్లూరు కోటయ్య (26) ముత్యాల తిరుపాలు (27) అ. యల్లమంద (29) అల్లింగం పెదకొండయ్య (30) అ. సుబ్బయ్య (31) అ. శరభయ్య (died) వారి (40) అ. శంకరమ్మ (41) అ. పీరయ్య (42) అ. రొసిరెలయ్య (41, 42 మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 40-వ ప్రతివాది శంకరమ్మ —ప్రతివాదులు.

— దావా సమ్మన్సు —

దావా షెడ్యూలు దాఖలా భూముల యందు వాదులకు హక్కు స్థిరపర్చుకొనుటకున్నూ, స్వాధీనమునకున్నూ, ప్రతివాదులమీద వాదులు దావా దాఖలు చేసియున్నందున ప్రతివాదులు ఆక్షేపణలు నిమిత్తం 30-6-58 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదా రోజున ప్రతివాదులు పై కోర్టున హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది.

—టి. రామమూర్తి - వాదులఅడ్వకేట్.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 324 of 57 O. S. 76 of 56

యం. రామకృష్ణయ్య శెట్టి —వాది.

శింహాద్రి రామలింగంశెట్టి వగైరాలు —ప్రతివాదులు.

ఈ నెంబరు క్రింది షెడ్యూలు ఆస్తి 16-6-58 తేది పై కోర్టువారిచే యేలము వేయబడును.

కోట సబురిజిస్ట్రారులో చేరిన గూడూరు తాలూకా చింతవరం గ్రామంలో 1-వ ప్రతివాదికి హక్కు అనుభవంగల మాగాణివివరం:-

నె 65 వ కట్టా సర్వే	190/5 రు	యె 0-4 ట్లు
	6	యె 0-47 ట్లు
	7	యె 0-37 ట్లు
	8	యె 0-30 ట్లు
	9	యె 0-29 ట్లు
	10	యె 0-39 ట్లు
	11	యె 1-34 ట్లు
	12	యె 0-12 ట్లు
	191/1 రు	యె 1-08 ట్లు
	2	యె 1-21 ట్లు
వు 163		యె 1-60 ట్లు
	—కుల్లు:-	యె 7-21 ట్లు

ఈ ఆస్తిమీద యేలాటి పరాధీనములు లేవు. సర్కారుపాట రూ. 4500/- లు.

—కె. వి. సుబ్బారావు - వాదిఅడ్వకేట్.

జమీన్ రైతు
సంవత్సరచందా రూ 10-0-0
అర్ధ సంవత్సరానికి రూ 5-0-0
విడి ప్రతి 0-3-0

★ శివారెడ్డి పద్యాలు ★

సిద్దారెడ్డివారి పెళ్ళి

ఇద్దరుకొడుకులే మక్కువలు,
యిద్దరుకళ్లాకు పేరుబిడ్డలుకొడుకే,
యిద్దరికొక్కటే ప్రాయము
వృద్ధిలేవుంది కట్నమెందుకోలేదో!

అత్తమామలుంటు అమ్మాయి, యబ్బాయి
మేనమామకొడుకు, మెత్తనోడు
కానరానిబంటు, కడగంటజూచు నీ
న్నారు నొకరినొకరు నవ్వుకుంటు.

కానరానివోళ్ళ కట్నాలు కాకించి
ప్రాణలాడ పెట్టిమూకలార!
రైనవాళ్లపిల్ల ఆత్మసంబంధమ్ము
వచ్చికరుసూసుంటె వదలలేడు

మార్నింగు పెళ్ళిళ్ళు

పోకపోతె మేలు పొయ్యేమిలాభమ్ము?
కాఫీసిర్లులోని కదలమంత్రు
మనకుగిట్టుబాట్ల మార్నింగు పెళ్లిళ్లు
యిన్నిచేసినోస్తె యింకబోను.

గుండాలమ్మపాలెం పెళ్ళి

వ్రాయమంటెవ్రాస్త వద్దంటెమానేస్త
మంచిపెద్దలుంటె మనవిచేస్త
కట్నాలున్నమంటె ఖాళీగ వదిలేస్త
కన్న చిన్నపెళ్లికబుర్లు చెపత.

నడిచివెళ్లలేక నడిరోడ్లోజేరాను
కళ్లుమిటకరిస్తు కార్లకొలను
చేలకొలదిబళ్లు వెళ్లాయియిడాదార్న
మనలబలకరించె మనిషిలేడు.

అడ్డదెబ్బదిన్నొ, రైపోనొ పెట్రోలు,
అరిగిపోనొ, యిరుసు యిరిగిపోనొ!
నాటుపురముకవికి మోటారుకారుల్లొ
స్థలమునియరు రెవ్వరలవుచెయరు!

పాతికేళ్లలోపు పడుచోడుఅబ్బాయి,
దిట్టమైనబాడి, దీప్తతార
పాలియమెంచినట్లు పసిబిడ్డలాగుంది
వధువుమల్లెమొగ్గ వన్నె చెప్ప

నవ్వుతారుసెపితె నానీళ్ళలోటాలా
కళ్లుమూసుకొని కాఫీదెచ్చి
పోసివారురెవరొ పారపాట్న సందట్లొ,
వద్దనోళ్లుపరిల, వదిలిపెట్ల.

మంత్రి పట్టాభి రామారావు

మాన్యాకు వచ్చినవుడు మాన్యాలుమాపట్ల
కష్టనిష్ఠురముల కళ్లజూచి
అసలులోకి పంయుపుయదనంగజేర్చావ
మంచికేశ! థాంక్సు మంత్రివర్య.

ఇనసుదుగు అంకమ్మ

జంకమట్టికొచ్చి యంకమ్మ గాకేసి
పూనామంద రెడ్డిగారిచేలా
తీనకొచ్చిపెట్టె తిరువార్యకేశారు
పది ఒదారుకెలు పాడుకేసి!

ఎని మేకపొకు తెన్నన్నిపాక్టేర్లు!
ఎని కోళ్లు పెత్తురెల్లవారెరు!
తన వ్రాగనెందు, తిలకాయుమాంపమ్ము
నం పోడుకేసు నాటిరినము.

దాలమెందు గారె పోశీనువచ్చింది
కట్టుకోలేను గట్టుమంది!
కారణమ్ము లేదు పూరంతినోకైరె
ఏమికేస్తవండి ఎల్లబుట్టి?

పైనదొరతనంలా పదవలేదు, పట్టాలు
వ్యాపుచేసి యములుపరిధిలేగ,
కోరికపైనకొకను నోరగేసుకుంటూరు!
సమయమెంచ్చైతికికి పద్దుకుంత్రు!

అందలు విద్యాకేత్తరె,
అందలు చదవాగరుసుకె యాగ్రామంలో,
ముందటిసోజాలు గావివి
ఏందిరి యంకమ్మకొలువు! ఎగతాళైయరా!

ఆటలాదస్థలము, హైస్కూలువున్నట్లు,
అనుపత్రిరైరిరి యపశిలేదు,
అగ్గమంద ఏట యంకమ్మకొలుపంటె?
అగ్రహించకండి ఆప్తులార!

జనవాణి

(5వ పేజీ తరువాయి)

నెలకొనియున్న సబ్ మేజిస్ట్రేట్ కోర్టును, కొన్ని రాజకీయ కారణాలవల్ల 1951 సం॥లో ఎత్తివేసి, తాలూకా ప్రజలకు నానాకష్టాలు కలుగజేశారు. ప్రజాందోళనవల్ల 1953 లో మరలా ఆ కోర్టును కందుకూరులో నెలకొల్పి ఏ సంవత్సరానికాసంవత్సరం పొడిగిస్తూ వస్తున్నారు.

సబ్ మేజిస్ట్రేట్ కోర్టు పరిస్థితి అస్తుబిస్తుగా వుంటుండగా, చిరకాలముగా కందుకూరులో నెలకొనియున్న సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టును ఎత్తివేసి దానికిబదులు, 1951 సం॥లో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును నెలకొల్పారు. ఇది శాశ్వత ఏర్పాటని ఆనాడు ప్రజలను నమ్మించారు. కాని 1-4-58 తేది నుండి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టునుకూడ ఎత్తివేసి, ఈ కోర్టు కేసులను కొన్నింటిని కావలికి, మరికొన్నింటిని కనిగిరికి బదిలీచేసి, కందుకూరుతాలూకా ప్రజలకు తీరని యిబ్బంది ప్రభుత్వం కలుగజేసింది. కందుకూరు తాలూకాపట్ల ఆకారణంగా సవతితల్లిప్రేమను ప్రదర్శిస్తున్నది. కనిగిరి కార్ను దృష్టిలో పెట్టుకొని యీ నిర్ణయం చేస్తారేమో అనిపిస్తున్నది.

వాస్తవంలో కనిగిరి సివిల్ కోర్టుల కేసుల ఫైలులో ముప్పాతికవంతు కందుకూరు తాలూకాకేసులే. కందుకూరు కేసులను యితర తాలూకాల కోర్టులకు బదిలీచేసి, అక్కడ అడిషనల్ కోర్టులను క్రొత్తగా ఏర్పాటుచేసేదానికంటె, కందుకూరు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుకే సివిల్ అధికారములనొసగి, దానిని మున్సిఫ్-మాజిస్ట్రేట్ కోర్టుగా ఏర్పాటుచేసియుంటే ఎంతో సమంజసముగా వుండేదికదా!

ఈ విషయమును గురించి మంత్రులకు కందుకూరు తాలూకా ప్రజలు మహజర్లు పంపుకొనియున్నారు. కావున సబ్ మేజిస్ట్రేట్ కోర్టును స్థాపించి, ప్రభుత్వం తన పొరబాటును సవరించుకొందురుగాకయని కోరుచున్నారు.

కందుకూరు —అయ్యర్

వార్తాచిత్రాలు

(5-వ పేజీ తరువాయి)

సినిమాథియేటర్లు ప్రదర్శిస్తుండగా, ఆంధ్రదేశంలో, స్థానికోత్పత్తిన్ని అవకాశం, వార్తాచిత్రాలు ప్రదర్శించబడటంలేదు. దాన్కి పెంటకేవు, వార్తాచిత్రాలను ప్రదర్శిస్తే వారానికి రు. 25/- లు ప్రభుత్వానికి చెల్లించవలసి వస్తుందని, ప్రభుత్వం ఈ చిత్రంగా వస్తుయిచేయకూడదా అని థియేటరు యజమానులు కారణంచెప్తున్నారు. కొల్లలుగా దబ్బుసంపాదించే థియేటరు యజమానులు తెలుగు వెండితెరపై ప్రజల విజ్ఞానసముపార్జనకు ఉపయోగపడేటందుకు, సమంజసంగాలేదు. ఇది సమదిత మైన సమాధానంగా కనపించదు.

నెల్లూరు "రంగమహల్"లో మాత్రం వార్తాచిత్రాలను, లాభసాటిగానే ప్రదర్శిస్తున్నారు. కాని యితర స్థానిక థియేటర్లు అవికూడా ప్రదర్శించడంలేదు. "రంగమహల్"వారు పర్మనెంటు లైసెన్సు యిచ్చేవరకు మాత్రమే ప్రదర్శిస్తారట. వార్తాచిత్రాలను స్థానికథియేటర్లు తప్పక ప్రదర్శించేటట్లు చూడవలసివుంది.

వార్తాచిత్రాలు విద్యార్థులకు, నిరక్షరాస్యులకెంతో ఉపయోగకరంగా వుంటాయి. కావున ప్రభుత్వం, వార్తాచిత్రాలను సినిమాథియేటర్లు తప్పక ప్రదర్శించేటట్లు ఆదేశించడం అత్యంత అవసరం. ప్రజలు, పత్రికలు దీని ఆందోళన చేయడంకూడ అవసరం.

—పద్మనాభరావు

In the Court of the Subordinate Judge - Chittoor.

O. S. 40 of 1954, E. P. 52 of 1957.

B. Munuswami Reddi —Petitioner - (D. H.)

Donthi Kuppiah —Respondent - (J. D.)

Donthi Kuppiah, residing in Bazaar St., Ponneri, Chengalput Dt.,

Take notice that the above Execution Petition was filed by the Decree-holder for realising the amount due to him in the above Decree by attachment and sale of your immovables and that the E. P. is posted to 26-6-1958 for your notice and that if you fail to appear on the said date you will be set experte and the E. P. will be proceeded with.

—P. S. RAMACHANDRAN,
Advocate for the Petitioner.

కావలి సబార్డినేట్ జడ్జికోర్టులో

O. S. No. 94 of 1957.

మార్తిని చినవెంకటప్పానాయుడువగైరాలు —పిటీషనర్లు - వాదులు.

(1) అల్లింగం శంకరమ్మ (2) అ. పీరయ్య (3) అ. రొసిరెలయ్య. (2, 3 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున గార్డియన్ తల్లి 1-వ రెస్పాండెంటు అల్లింగం శంకరమ్మ)

—రెస్పాండెంట్లు, 40, 41, 42 ప్రతివాదులు.

ఈ దావాలో అల్లింగం శరభయ్య చనిపోయినందున రెస్పాండెంట్లను వారసులుగా చేర్పించకోరి వాదులు పిటీషన్ దాఖలు చేసియున్నందున ఆక్షేపణలనిమిత్తం 30-6-1958 తేదికి వాయిదా వేయబడియున్నది. వాయిదా రోజు రెస్పాండెంట్లు హాజరై వారి ఆక్షేపణలను తెలుపుకోవలసినది.

—టి. రామమూర్తి, వాదుల - (పిటీషనర్లు) అడ్వకేట్.

నెల్లూరు ముచ్చట్లు

[6,7 పేజీల కొరవ]

బ్రాందిబుడ్లు దొరికినవి

ప్రొహిబిషన్ ధీకరించలో పాతి వేయి సారాయి అంగడిమీద 3 తేది టవున్ సర్కిల్ శ్రీ శ్రీనివాసరావు, సంతపేట పోలీస్ దాడిచేయగా, మైరావణుని గృహంలాగా అమర్చబడిన ఒక రహస్య అల్మారాలో 8 విస్కీబుడ్లు, 1 బ్రాంది సీసా, 1 బీరుబుడ్డి, రెండు ఖాళీ బీరుసీసాలు దొరికినవట. అంతా విదేశీసరుకు. సారాయిఅంగడిలో లేదని, సిమాస్తా పాండురంగారావునుమాత్రం అరెస్టు చేశారని, నారాయణమీదకూడా కేసు పెడతారని తెలుస్తున్నది.

శ్రీ త్రిసర్కిల్ గారు చురుకుగా వ్యవహరిస్తున్నందుకు సంతోషం. కాని రాత్రిపూట టవునులోబయట కనబడేవారిని విచక్షణా రహితంగా అనుమానంతో పట్టుకుపోవడం, పట్టుకపోయిన విషయం వారి బంధువులకు తెలియపరచకపోవడం యీవిధంగా అనవసర బాధలకు కొందరు గురికావలసి వస్తున్నదని మునిసిపల్ కౌన్సిలరు శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు తెల్పుతున్నారు. ఈ విధంగా తన అంగడిలో పనిచేసే ఒకవ్యక్తి బంధువును పట్టుకున్నారని, అట్లనే లక్ష్మణగుప్త పార్కులో పడుకొనివుండిన ఒక యానాదిని కూడా అరెస్టుచేశారని వారు తెల్పుతున్నారు. ఇదేమిటో విచారించవలసిందిగా సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారిని కోరుతున్నాము.

కనిగిరి, వెంకటగిరి ట్రెయినింగు స్కూళ్లు

వెంకటగిరి ట్రెయినింగు స్కూలు బేసిక్ ట్రెయినింగుస్కూలుగా మార్చబడినదని, ఇందులోను పల్లిపాడు స్కూలులోను సీనియరు బేసిక్ కోర్సులో విద్యార్థులు చేర్చుకోబడుదురని, దరఖాస్తులు 20-6-58 లోగా డిప్యూటీ ఇన్‌స్పెక్టరుకు చేరవలెనని—

కనిగిరి ట్రెయినింగుస్కూలులో వెండటి సంవత్సరం సెకండరీగ్రేడు కోర్సుకు విద్యార్థులు చేర్చుకోబడుదురని, దరఖాస్తు ఫారాలు డిప్యూటీ ఇన్‌స్పెక్టరునుండి పొందవచ్చునని జిల్లావిద్యాశాఖాధికారిగారు తెల్పుతున్నారు.

ఐదవ తరగతి తెలుగు వాచకములు

ఆంధ్రప్రభుత్వం ప్రచురించిన ప్రాథమిక పాఠశాలల 5 వ తరగతి వాచకము ఆయా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల ద్వారా సప్లయి చేయబడుచున్నవని, యీసంవత్సరంనుండి యీ వాచకములుతప్ప వేరే వాచకములను స్కూళ్ళలో వాడరాదనికూడా జిల్లా విద్యాశాఖాధికారిగారు ప్రకటిస్తున్నారు.

ఇందుకూరుపేట బ్లాక్ కౌన్సిల్

పరిపాలనా వికేంద్రీకరణమునకు సంబంధించి, శ్రీ బల్వంతరాయ్ కమిటీ సూచనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా, జిల్లాకొక జాతీయ విస్తరణ కేంద్రం చొప్పున 20 కేంద్రాలలో అమలుపరచుటకు నిశ్చయించిన సందర్భంలో, నెల్లూరుజిల్లాకు సంబంధించి ఇందుకూరుపేట జాతీయ విస్తరణ కేంద్రాన్ని ఎన్నుకొన్నారు. ఈ కేంద్రంలో త్వరలో బ్లాక్ కౌన్సిల్ ఏర్పాటు చేయబడి, జూలై 1 తేదినుండి అమల్లోకి వస్తుందని తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇందుకూరుపేట ఫిర్కాలో వున్న 33 పంచాయితీల ప్రెసిడెంట్లు, సంక్షేమసంఘాలు వగైరాలకు సంబంధించి మరొక అయిదుగురు ప్రతినిధులు, స్థానిక శాసన సభ్యులు, అధికారవర్గం ఎక్స్ అఫిషియో సభ్యులుగా, బ్లాక్ కౌన్సిలు సభ్యులుగా ఏర్పడగలరనీ, వీరందరూ కలసి బ్లాకు అనధికార సభ్యులనుండి ఒకరిని బ్లాక్‌కౌన్సిలు అధ్యక్షునిగాఎన్నుకోవలసి వుందని తెలుస్తున్నది.

ప్రస్తుతం, జిల్లాబోర్డు, ప్రభుత్వ యాజమాయిషీ క్రిందనున్న వైద్య, విద్యా సంస్థలు, రహదారుల వగైరాల పరిపాలనను యీ బ్లాక్ కౌన్సిలే స్వయంగా నిర్వహిస్తుందట.

ఇందుకూరుపేట బ్లాక్ కౌన్సిలును సర్వుల సహకారంతో ఆదర్శవంతంజేసి, రాష్ట్రానికి మార్గదర్శకం చేయాలని, తత్సంబంధితులైన ప్రజాప్రతినిధులను, అధికార వర్గాన్ని కోరుతున్నాము.

అలవలపాడులో బందిపోటు ప్రయత్నం

దర్శి తాలూకా అలవలపాడులో వారంరోజులక్రిందట, రాత్రిపూట దేవతా చినకోటయ్య అను వర్తకుని యింటికి; గడ్డలు వగైరాలుకట్టుకొని, కర్రలతో 10, 15 మంది బందిపోటుగావచ్చి, కోటయ్యను కొట్టితోయగా, కత్తులు చూపి గందరగోళం చేశారని భయభ్రాంతులైన చుట్టుప్రక్కలవారు ఆ చెంతనే రాళ్లేసి; కల్లూరు కోటయ్య కొంతమందిని చేర్చుకొని బందిపోటుదార్లతో ఢీకొన్నారని, ఒక అరగంట పోరాటం తర్వాత, గ్రామస్తులబలం ఎక్కువకాగా, దొంగలు పరారు చిత్తగించారని తెలుస్తున్నది. పోలీస్ దీనిని బయటికీడిసి, ప్రజలలో వ్యాపించిన భీతిని పోగొట్టవలసిందిగా కోరుతున్నాము.

అవి - ఇవి

రాపూరు-దాచూరు ఆస్పత్రులు

డాక్టర్లులేక రోగులు బాధపడిపోతున్నారు. డి. యం. ఓ. తమ్మాల్ గారు స్వయంగా యీ విషయంలో శ్రద్ధ తీసుకొని తక్షణం డాక్టర్లను నియమించవలసిందిగా కోరుచున్నాము.

సూళ్లూరుపేట రూ 1500 లు

వరదబాధితుల సహాయార్థం దాఖలుచేసిన 15 వేలలో ఖర్చు అయినది పోను మిగిలిన 15 వందలు అయిదుమాసాల తర్వాత మున్సబు ఖజానాలో కట్టబడినట్లు తెలుస్తున్నది. ఈ సంబంధంలో ఏమిటో విచారించవలసిందిగా కలెక్టరు గారిని కోరుతున్నాము.

శ్రీహరికోటకు కేంద్రమంత్రి

కేంద్రమంత్రి శ్రీ బి. ఎ. ఎస్. దాతార్ పోలీస్ యూనిట్ పరీక్షింపను పరిశీలించుటకు శ్రీహరికోటకు విచ్చేయుచున్నారని శ్రీ బెజ్జం [illegible] రాఘవయ్యగారు తెల్పుతున్నారు.

కోట "చింతామణి"

కోట పాఠశాల భవన సహాయార్థం సినీ తారలు జగ్గయ్య, జి. వరలక్ష్మి, నిర్మాత ఘంటసాల కృష్ణమూర్తిగారల ఆధ్వర్యమున 19-6-58 తేది "చింతామణి" నాటకాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఆ ప్రాంతీయులు యీ సత్కార్యానికి అన్నివిధాల ప్రోత్సాహమివ్వవలసిందిగా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యంగారలతోపాటు, మేమూ కోరుతున్నాము.

టి. వి. యస్. లారీ ఆఫీసు

నెల్లూరులోని యీ లారీ సర్వీస్ కార్యాలయం ఎప్పుడంటే అప్పుడు మూసివేస్తున్నందున ప్రజలకు చాల యిబ్బందిగా వున్నదని ఒకరు ఫిర్యాదు చేస్తున్నారు. సమర్థతలో జగత్ప్రసిద్ధిచెందిన యీ సర్వీసు యిలాంటి ఫిర్యాదులకు అవకాశమివ్వకుండ వుండడం బాగుంటుంది.

అగ్నిప్రమాదం

నెల్లూరు శ్రీనివాస అగ్రహారంలో 1 తేదిన రెండు పూరిండ్లు అగ్నిప్రమాదానికి గురియై, 635 రూపాయల విలువగల కరెన్సీనోట్లు కాలిపోయినవట.

గత 31 తేది రాత్రి కావలిలో 3 యిండ్లు కాలిపోయినందున సుమారు 2 వేలు—

ఆత్మకూరు తాలూకా తూర్పు కంభంపాడులో 3 తేది 9 యానాదుల యిండ్లు కాలిపోయినందున వెయ్యి రూపాయలు నష్టమైనట్లు తెలుస్తున్నవి.

వ్యవసాయశాఖ

'వ్యవసాయశాఖ వ్యవసాయదార్ల కుపయోగపడదు' అనే లోకోక్తి పూరకే ఏర్పడలేదు. అదు ఎరువుకుగా రైతులకు పంపిణీ చేయుటకు సప్లైనియోగింజలు వచ్చి ఎంతో కాలమైనా, రైతు ఎన్నిసార్లు తిరిగినా, గింజలు చల్లుటకు అదును దాటిపోతున్నా, ధర రాలేదంటుందట నెల్లూరు వ్యవసాయశాఖ. బహుశా నారుతీతల తర్వాత పంచుతుందేమో లెండి! ఖరీదు ధరవచ్చిన తర్వాత తీసుకొనే ఏర్పాటుతోనైనా వెంటనే ఆగింజలను రైతులకివ్వవలసిందిగా కోరుతున్నాము.

గోరక్షణ సంఘము

నెల్లూరుమండల గోరక్షణసంఘ సర్వసభ్య సమావేశం 15-6-58 తేది సా. 6 గంటలకు సంఘ ఆవరణంలో జరుగునని, సభ్యులు తప్పక హాజరు కావలసిందిగా అధ్యక్షుడు సుంకు వెంగన్నగారు కోరుతున్నారు.

శ్రీమద్రామాయణము

(2 వ పేజీ తరువాయి)

యథార్థమురయ్యెనా," అని సీత రామనామస్మరణ చల్ల మహాంగీనోవ పలికెను. ఆ విధముగా ఆపదనిఖుల్తై సీతాదేవికి, హనుమంతుని ఓదార్పులపై అధికమైన విశ్వాసము, దృఢమైన ప్రీతియు కలుగజొచ్చెను. అంత నా వానరశ్రేష్ఠుడు ఉత్సాహముతో నా సీతను ఓదార్చెను. [illegible] సీతను మరింత దగ్గరకు జరిగి [illegible] భయపడి ఆతని మాటలయందు నమ్మకమును [illegible] అనుమానించక [illegible]

(సశేషము)

స్పెషల్ రిక్షా అమ్మబడును

మంచి స్ప్రింగులు వేసిన సీటు - ఇద్దరు కూర్చొనుటకు చాలిన వెడల్పు - గతుకుల్లో అదరకుండా బండికి స్ప్రింగులు - ఎక్కుటకు మెట్టు మున్నగు అన్ని సౌకర్యములు గలిగిన స్పెషల్ రిక్షా అమ్మబడును.

వివరాలకు:-

జమీన్ రైతు

నెల్లూరు

పసిరికలు - కామెర్లు

భయపడవనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు,

రంగనాయకులపేట — నెల్లూరు.

పిఠాపురం శర్మగారి

తేలుమందు (రిజిష్టర్డు)

15 నిమిషములలో గుణము.

24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.

తేలుమందు డిపో - తణుకు.

పశ్చిమ గోదావరి జిల్లా

సంతృప్తిని సౌందర్యాన్నీ

రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు

నగల వర్తకులు

చిన్నబజారు — నెల్లూరు





ఆంధ్ర భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

రంగాగారి వర్గంవారు చాలాతొందర పడ్డారు. శాసనసభాపార్టీ కార్యవర్గానికి, రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గానికిగూడా రాజీనామాలిచ్చి పెద్దపొరపాటుచేశారు.

కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంలో అన్యాయం జరిగినమాట వాస్తవమే. సంజీవరెడ్డిగారి స్వోత్కర్ష వుండనీండిగాని, కేవలం సంకుచిత మనోవృష్టితోనే అభ్యర్థుల నిర్ణయం జరిగింది. అట్లని ఒకరిద్దరు మంచివారుకారని కాదు. కాని స్థానికసంస్థల నియోజకవర్గాలకు నిర్ణయింపబడినవారుగాని, యిప్పుడు శాసనసభ స్థానాలకు సెలక్టుచేయబడ్డవారుగాని – అత్యధిక సంఖ్యాకులు సంజీవరెడ్డి ముఠావారేగాని, యితరులుకాదు.

కాని అభ్యర్థుల సెలక్షన్ బాగులేకుంటే ఆ విషయం కేంద్ర పార్లమెంటరీబోర్డు దృష్టికి తేవలసింది. హైకమాండు అంత పట్టించుకొని న్యాయం చేస్తారని కాదుగాని, రాష్ట్రాలలో జరిగే లోపాలు వారికి నివేదించవలసిన బాధ్యతలోకటున్నదిగదా! వారు చేసేదిలేక పోయినా, ఫిర్యాదు చేయనప్పుడు దానిని వారు ఆక్షేపణక్రింద తీసుకొనే అవకాశముంటుంది. అందువల్ల యిక్కడ అభ్యర్థుల నిర్ణయంలోని పక్షపాతాన్నిగూర్చి అగ్రనాయకులకు తెల్పకుండా ఒకేసారి రాజీనామాలిచ్చేసరకు - అగ్రనాయకులసానుభూతిని పూర్తిగా కోల్పోవలసివచ్చింది. చెన్నారెడ్డిప్రభృతులు చేసినపని - సంజీవరెడ్డి వర్గంవారికి అనుకూలమై కూర్చున్నది.

అంతేగాదు అసలు పదవులకొరకు పేచీ పెట్టుకోవడం, వీధికెక్కడం గూడా వుచితంగాదు. తమకు అన్యాయం జరిగితే, సహనం వహించి ఆ మాత్రం త్యాగానికి సిద్ధపడితే - తమకు నైతికంగా ఎంతోబలం ఏర్పడుతుంది; ప్రజాసానుభూతి ఎంతో హెచ్చుతుంది; హైకమాండుగూడా యదార్థ పరిస్థితులను గుర్తించక తప్పదు. పదవుల విషయంలోగాక, పరిపాలనలో, విధానాలలో వున్న లోపాలను సరిచేయుటలో అధికారవర్గంతో విభేదించి, పార్టీలోనే ప్రతి ఘటనను నిర్మిస్తే ఆ పరిస్థితులు వేరు. కాని పదవులకొరకు జగడిస్తే ప్రజలు దానిని స్వార్థంక్రింద జమకట్టే అవకాశముంటుంది.

ఓబులరెడ్డిగారి ఢిల్లీ రాయబారం అననుకూలంగా పరిణమించినట్లుంది. తమకు తెల్పకుండా రాజీనామాలివ్వడం, రాజీనామా లేఖలు తమకుచేరకముందే పత్రికలలో గందరగోళంగా వార్తలు రావడం, యీ వర్గంవారిపట్ల హైకమాండు దురభిప్రాయ పడుటకు అవకాశం కలుగజేసింది. రాజీనామాల విషయం హైకమాండు దృష్టికిపోయి, ఆవిషయంలో వారి దృక్పథం తెలిసేంతవరకైనా, పత్రికలకు పొక్కకుండా వుంచివుంటే కొంత బాధ్యతాయుతంగానైనా వుండివుండేది.

ఈ విషయంలో సంజీవరెడ్డిగారి ప్రకటన చాల కఠినంగా, గర్వపూరితంగా వున్నది. నాయకుడనే వ్యక్తికి నమ్రత వుండాలగాని, యిలాంటి ప్రవర్తన ఎదుటివారిని రెచ్చగొడుతుంది. మంత్రివర్గంపట్ల ప్రజలలో ఎంత వ్యతిరేకత వుందేది, హైదరాబాదు విలాస వాతావరణంలోవుండే సంజీవరెడ్డిగారికి తెలిసినట్లులేదు. తమవల్ల కాంగ్రెస్సంస్థ ఎంత నాశనమౌతుందో వారికి తెలియడంలేదు. తమకుతాము తెలుసుకునే శక్తిలేకపోతే, చరిత్రయినా వీరికి చక్కని గుణపాఠం నేర్పగలదు. సంజీవరెడ్డిగారి వైఖరి యింత పెడసరంగా, యింత గర్వపూరితంగా, యింత ఆసైర్యతా పూరితమైతే, అది ఎంతోకాలం సాగబోదు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా వ్యవహరించినవారు – వారు ఎంత శక్తిసంపన్నులైనా, ఎంత మహా నిపుణులైనా – పతనంగాక తప్పదు. సంజీవరెడ్డిగారు శాశ్వతంగా అధికారాన్ని నిల్పుకోగలమని అభిప్రాయపడితే అదిపొరపాటు కాగలదు.

రాజీనామాలిచ్చిన రంగాగారి వర్గంవారు కనీసం కాంగ్రెస్కు వ్యతిరేకంగానైనా చేయకుండడం అవసరం. ఆ పనిగూడాచేస్తే తమ చర్యను వారు ఏవిధంగానూ సమర్థించుకోలేరు. సంజీవరెడ్డివర్గంవారు యీ వర్గంవారిమీద చేసే ఆరోపణలు యదార్థమని రుజావు చేసుకోవడమౌతుంది. హైకమాండుగూడా మరింత దురభిప్రాయ పడుతుంది. కాబట్టి రాజీనామాలద్వారా రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపట్ల తమ అసంతృప్తిని, వ్యతిరేకతను స్పష్టంచేశారుగనుక, ఎన్నికలలో కాంగ్రెసును ప్రతిఘటించకుండా, సంస్థపట్ల తమకేలాంటి అవిధేయతలేదని రుజావుచేసుకోవలసిందిగా కోరుతున్నాము.

కౌన్సిల్ ఎన్నికలు

(మొదటి పేజీకొరవ)

వాగ్వివాదంగూడాజరిగిందని, యిదంతాగూడ స్వతంత్ర అభ్యర్థికి మొదటి ఓట్లనిచ్చే తెనాలి ప్రజాసోషలిస్టు ఛైర్మెన్ సన్నపనేని వెంకట్రావు ముందు జరిగిందని ఒక రాజకీయవాది అన్నాడు.

అభ్యర్థులకు ప్రాంతాలు నిర్ణయించారా?

ఆయా అభ్యర్థులకు ఆయా ప్రాంతాలు రాష్ట్ర కాంగ్రెస్ నిర్దుష్టంగా ఏర్పరచినట్లు, పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారికి నెల్లూరు, మిగత ఓట్లకు కృష్ణజిల్లాను నిర్ణయించినట్లు, కాని ఏ. సి. దీనిని వుల్లంఘించి మూడుజిల్లాలలోను ప్రయత్నిస్తున్నట్లు ఒక అభియోగం. అలాంటి ఏర్పాటేమీ లేదని ఒక బాధ్యతగల వ్యక్తి అన్నారు.

గుంటూరు జిల్లాలోని ఒక మేజరు పంచాయితీ అధ్యక్షుని వద్దకు యిటు ఏ. సి.. అటు బ్రహ్మానందరెడ్డి యిరువురుపోగా, ఎవరికివ్వమంటే యిరువురు ముందు తేల్చుకొని వస్తే, ఆ అభ్యర్థికి తమఓట్లు యివ్వగలమని చెప్పారట. కాని ఆ ఓట్లు రాఘవరెడ్డిగారికే రాగలవనేది నమ్మదగిన విషయం. ఫలాని ఏరియా అనిగాని; లేక ఒక్కొక్క అభ్యర్థి కావలసిన ఓట్లకంటె ఎక్కువ ప్రయత్నించగూడదనే నిబంధన వుంటేతప్ప కాంగ్రెస్ అభ్యర్థులందరూ గెలవడం కష్టం.




కౌన్సిలుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా నిర్ణయించబడిన
శ్రీమతి భారతీదేవి రంగా శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ

వీరరాఘవరెడ్డిగారు గెలుస్తారు

వీరరాఘవరెడ్డిగారు తప్పక గెలుస్తారని, మూడుజిల్లాలలో బలం బాగున్నదని పర్యటించి వచ్చినవారు చెప్తున్నారు.

గుంటూరులో కాంగ్రెస్ మునిసిపాలిటీ చిక్కలేదు. అందువల్ల వీటిలో అటు స్వతంత్రులకు, యిటు పలుకుబడిగల కాంగ్రెస్ వాదులకుగూడా స్థానం దొరుకుతున్నది. ఈ ఓట్లుకొరకు ఏ. సి. ప్రయత్నం పూర్తిగావున్నది.

సత్యనారాయణరాజుగారు

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యులుగా వుంటున్న అల్లూరు సత్యనారాయణరాజుగారి పేరు ఎందుకు అభ్యర్థుల జాబితాలో చేర్చబడిందో, తిరుగా ఢిల్లీలో ఎందువల్ల తీసివేయబడిందో వూహా కందడంలేదు.

కౌన్సిల్ అభ్యర్థులలిస్టులో రాజాగారిపేరు కనపడేసరికి, రాష్ట్ర రాజకీయాలలో తన స్థానాన్ని నిల్పుకునేందుకు రాజాగారు కౌన్సిలుకు ఎన్నిక అవుతున్నారని, వారు మంత్రిగూడా కావచ్చునని వూహించబడింది. ఏ కారణంతో కార్యదర్శిత్వానికి సత్యనారాయణరాజుగారు యిస్తానన్న రాజీనామాను హైకమాండు ఆమోదించలేదో, ఆ కారణంతోనే కౌన్సిల్ అభ్యర్థిత్వానికిగూడా అగ్రనాయకులు సమ్మతించి వుండరని మా వూహ. సంజీవరెడ్డిగారు తన మిత్రుణ్ణి ఎంత యిక్కడ నిల్పుకోదలుస్తున్నా, హైకమాండు ఆమోదిస్తున్నట్లు లేదు!

జె. వి. నరసింగరావు

మహారాజకీయాల కుంభకోణం గాకుంటే ప్రజలచే నేరుగా ఎన్నుకోబడిన శాసనసభ్యుడుగా, ఎన్నిక వివాదంలో న్యాయస్థానంలో గెలిచినవాడుగా, మంత్రిగా వుంటున్న వ్యక్తికి యిప్పుడు కౌన్సిలుకు ఎన్నిక కావలసిన అవసరం ఏమికలిగిందని? వీరి అభ్యర్థిత్వాన్ని హైకమాండు యీ దృష్టితోనే చూచివుంటుంది. అందువల్లనే ఆమోదించలేకపోయింది.

మహిళా అభ్యర్థులు

కౌన్సిలు అభ్యర్థులలో స్త్రీలకు నాలుగు స్థానాలు లభించడం అటుంచి, అందులో ముగ్గురు ఆంధ్ర జిల్లాలవారు కావడం, అందులోనూ కాంగ్రెస్ వాదులుగా, మహిళాభ్యుదయానికి కృషిచేసినవారుగా, ప్రజలకు సుపరిచితులైన త్యాగులు కావడం విశేషం.

శ్రీమతి భారతీదేవిరంగా గారిని అభ్యర్థిగా నిర్ణయించడంలో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు ఎంతో రాజకీయ చతురతను, లౌక్యాన్ని ప్రదర్శించారు. వీరు కౌన్సిలులో తప్పక వుండవలసినవారు. కాని ఆమె అభ్యర్థిత్వాన్ని ఆమోదించేదీ లేనిదీ యింకా తెలియలేదు.

మద్రాసు మాజీ శాసనసభ్యురాలు, శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ గారు దాదాపు ఏడు సంవత్సరాల అజ్ఞాతవాసానంతరం తిరుగా శాసనసభారంగంలో ప్రవేశిస్తున్నారు.

మూడవవారు కవయిత్రి, మహిళా నాయకురాలు, కాంగ్రెస్వాది, అనేక స్త్రీసంస్థల అభ్యుదయానికి విశేషపట్టుదలతో పనిచేసిన శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ గారు. వీరు కనకమ్మ గారికి అత్యంత సన్నిహితులు. శ్రీ కస్తూరిదేవి విద్యాలయం కమిటీ సభ్యులుగా ఆ సంస్థ అభివృద్ధికి ఎంతో కృషిచేసినవారు. శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం స్థాపనలో భాగస్వాములై, ఆ కమిటీ కార్యదర్శినిగా పనిచేసి, ప్రస్తుతం స్వంత జిల్లాయైన పశ్చిమ గోదావరిలోనే వుంటూ, మహిళా సంక్షేమ కృషిలో నిమగ్నులై వున్నారు. వీరిని అభ్యర్థిగా నిర్ణయించడంలో రాష్ట్రకాంగ్రెస్ ఎంతో వుచితజ్ఞతను ప్రదర్శించిందని చెప్పవలసి వుంటుంది.

వ్యతిరేకవర్గంవారు స్వతంత్రంగా పోటీజేస్తారా?

శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గానికి, రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గానికి చెన్నారెడ్డి, చంద్రమౌళి, ఓబులరెడ్డి ప్రభృతులు రాజీనామాలు చేయడం, కౌన్సిల్ అభ్యర్థుల నిర్ణయంపట్ల అసంతృప్తి వెలిబుచ్చడం, గోవాడ పరంధామయ్యలాటివారు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్ల ప్రతిపాదకులుగా వుండడాన్నిబట్టి, యీ వర్గంవారు శాసనసభలోగూడా తమ అభ్యర్థులనుపెట్టి పోటీజేస్తారా అనే సందేహం కలుగుతున్నది. నామినేషన్లు, వుపసంహరణలు పూర్తికానిదే యిదమిద్ధమని చెప్పలేము. కాని వీరు యింత హ్రస్వ దృష్టితో, అవిజ్ఞతగా వ్యవహరిస్తారని భావించము.

నెల్లూరుజిల్లా కందుకూరుతాలూకా
పొన్నలూరు పంచాయతీ కోర్టులో
సివిల్ నెం. 6/1957 దు.

కేముల వెంకటకృష్ణమ్మ —వాది.
సవలం ఒక్కలయ్య - తెనాలి —ప్రతివాది.

వాదికి ప్రతివాదివల్ల రావలసినబాకీ రాబట్టుకొనుటకుగాను పై కోర్టులో దావా వేయగా నోటీసునిమిత్తం 28-6-58 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆక్షేపణలున్న ఆ నాడు పై కోర్టువారికి తెలుపుకొనేది.

—కేదరపల్లి అంకిరెడ్డి - ప్రెసిడెంటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press. 170. Thipparajuvari St, Nellore.